# మానేరు జనత ®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

14.05.2025 బుధవారం Wednesday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 26 | పేజీలు : 8 Pages : 8 | Published from : Karimnagar



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్


## క్రికెట్ ఫ్యాన్స్‌కు బీసీసీఐ గుడ్‌న్యూస్

మే 17న ఐపీఎల్ తిరిగి ప్రారంభం



07



## ఆపరేషన్ సిందూర్‌తో భారీగా నష్టం

మెల్లగా వాస్తవాలు అంగీకరిస్తున్న పాక్

11మంది సైనికులు చనిపోయారన ఆర్మీ వెల్లడి

04

## జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ

నేడు సుప్రీం చీఫ్ జస్టిస్‌గా గవాయ్ ప్రమాణం

ప్రమాణం చేయించనున్న రాష్ట్రపతి



04

# ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే

## అది మన సంప్రదాయం.. విధానం కూడా

- వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా
- ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సిందూర్ నినాదం
- యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు
- ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన మోడీ
- సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని



ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నారన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగు తోందని తెలిపారు.

**చండీఘడ్, జనతా న్యూస్:** 'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ సందర్భంగా సైనికులతో ఆయన మాట్లాడారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమన్నారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

మిగతా 4 లో



02

## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

- రాజీవ్ యువ వికాసం స్కీమ్‌పై భట్టి



## క్రమ-శిక్షణ కలిగిన కార్యకర్తను


03

- కేటీఆర్‌ను పార్టీ అధ్యక్షుడిని చేసినా అనుసరిస్తా
- పార్టీ మారడం అన్న ప్రచారంలో నిజం లేదు:
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



## కాశ్మీర్‌లో మళ్లీ ఉగ్రవాదుల ఏరివేత

- ముగ్గురు ఉగ్రవాదులను మట్టుపెట్టిన బలగాలు



02

## అండమాన్‌ను తాకిన రుతు పవనాలు

- భారత వాతావరణ శాఖ వెల్లడి

## దేశంలో తుర్కియా వ్యతిరేక నినాదం

ఆ దేశ యాపిల్ల అమ్మకాలపై నిషేధం

## సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు



- విద్యా సంవత్సరానికి ముందే ఏర్పాట్లు
- సీఎస్ రామకృష్ణారావు ఆదేశం

**హైదరాబాద్, జనతా న్యూస్:** సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. విద్యార్థులకు అందించే కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్

మిగతా 2 లో



## సుందరీమణుల సందడి

చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

గ్రూప్ ఫోటోలు దిగిన అందాల అతివలు

లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు

.. వివరాలు 2లో

## పని చేయించడం కూడా రాదా?



- ఆసుపత్రుల నిర్మాణంలో ఆలస్యం
- అధికారుల తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి

# అండమాన్‌ను తాకిన రుతు పవనాలు

## భారత వాతావరణశాఖ వెల్లడి

**న్యూఢిల్లీ, మే 13:** నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు వతావరణశాఖ శుభవార్త తెలిపింది. మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతాన్ని తాకినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాల ఆగమనంతో గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు పడుతున్నాయని పేర్కొంది. కాగా, రానున్న మూడు, నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులతో పాటు- దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య వరకు విస్తరించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ చెప్పుకొచ్చింది. మే 27వ తేదీ నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే ఛాన్స్ ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. కాగా, సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు అండమాన్ ను తాకుతాయి. కానీ, ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కనబడుతున్నాయి. అలా, జరిగితే 2009 తర్వాత అంచనాల కంటే ముందే రుతుపవనాలు రావడం మళ్లీ ఇప్పుడే. అప్పుడు, మే 23వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకగా.. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వం-ర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొనింది. ఇక, జూన్ 12వ తేదీ వరకు తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకనున్నాయి. తెలంగాణలో ఈ సారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో మరో వారం రోజుల్లో అధిక ఉష్ణోగ్రతల ప్రభావం ముగియనుంది అని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# ఉగ్రవాది అరెస్ట్ వార్త అబద్ధం: సైబర్ సెక్యూరిటీ

**హైదరాబాద్, మే 13:** శంషాబాద్ విమానాశ్రయంలో ఓ ఉగ్రవాది పట్టుబడినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని సైబర్‌సెక్యూరిటీ ఖండించింది. ఇది ఫే÷- వార్త అని పేర్కొంది. ఉగ్రవాదిని భద్రతా బలగాలు అదుపులోకి తీసుకుంటున్న వీడియో చక్కర్లు కొడుతోంది. అయితే, దీనిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు స్పష్టత ఇచ్చారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది ఫేక్ వీడియో అని ఫ్యాక్ట్ చెక్ ద్వారా నిర్ధరించారు. ఇటీవల శంషాబాద్ ఎయిర్ పోర్టులో మాక్ డ్రిల్ సందర్భంగా తీసిన వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని తెలిపారు. అధికారులు ధ్రువీకరించని నకిలీ వీడియోలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. తప్పుడు వీడియోలు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# ఆసుపత్రుల నిర్మాణంలో ఆలస్యం

## అధికారుల తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి



**హైదరాబాద్, మే 13:** సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం ఆలస్యం అవుతుండడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. కుంటిసాకులతో నిర్మాణాలను ఆలస్యం చేయడంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంట్రాక్టర్లతో పని చేయించడం కూడా రాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలపై మంత్రిసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు వికాస్ రాజ్, హరి చందన, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సనత్ నగర్ లో ఆస్పత్రిని జూన్ 2వ తేదీన ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం టార్గెట్ గా పెట్టుకున్నా.. పనులు ఎందుకు వేగంగా కొనసాగడం లేదని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఎప్పటి వరకు 5 సూపర్ స్పెషాలిటీ- ఆసుపత్రులు నిర్మాణం పూర్తి చేస్తారో టెక్నికల్ గా అంచనా వేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక, ఆసుపత్రులకు సంబంధించిన నిర్మాణ పనులను ఆర్ అండ్ బీ, వైద్య పరికారాలను వైద్యారోగ్య శాఖ ఎస్టిమేట్ వేసుకోవాలని సూచించారు. ప్రతీవారం ఆసుపత్రుల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేయాలని మంత్రి కోమటిరెడ్డి నిర్ణయం తీసుకున్నారు.

# ఏపీ సైనిక్ స్కూల్లో తెలంగాణ పిల్లలకు అవకాశం ఇవ్వాలి: పొన్నం




**హైదరాబాద్, మే 13:** రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే వరకు ఏపీలో తెలంగాణ పిల్లలకు స్థానికత్వం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్రం, ఏపీ సర్కార్ నిర్ణయంతో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసిన 20వేల మంది విద్యార్థులు నైరాశ్యంలో ఉన్నట్లు- తెలిపారు. దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయని, తెలంగాణలో తొందరగా ఏర్పాటు- చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సుందరీమణుల సందడి

## చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

## గ్రూప్ ఫోటోలు దిగిన అందాల అతివలు

## లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు







**హైదరాబాద్, మే 13:** ప్రపంచ సుందరీమణులు మంగళ వారం సాయంతరి హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు. చార్మినార్ దగ్గర 109 దేశాల అందగత్తెలకు రెడ్ కార్పెట్‌తో.. సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతంతో స్వాగతం పలికారు. చార్మినార్ అందాలను, చుట్టుపక్కల ప్రాంతాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. ఆ తర్వాత చార్మినార్ దగ్గర ప్రత్యేక ఫోటో షూట్ నిర్వహించారు. లాడ్ బజార్ లోని తొమ్మిది ప్రముఖ దుకాణాల్లో ఈ సుందరీమణులు షాపింగ్ చేసారు. గాజులు, ముత్యాల హారాలు, ఇంకా అలంకరణ వస్తువులు కొనుగోలు చేయ డమే కాక.. అక్కడే గాజులు తయారీ విధానాన్ని కూడా స్వయంగా వీరు పరిశీలించారు. నాలుగు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూప్ రెండు షాప్ లలో షాపింగ్ చేసే లా ఏర్పాట్లు చేశారు. అనంతరం చార్మినార్ నుంచి చౌమ హల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. హెరిటేజ్ వాక్‌కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవ ర్షన్ విధించారు. పహెల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూ ర్ నేపథ్యంలో పాతబస్తీ వీధులన్నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదీనా, చార్మినార్, శాలిబండ, వొల్గా జంక్షన్, ఖిల్వత్ రోడ్లను పూర్తిగా క్లోజ్ చేశారు. ఇవాళ రాత్రి 11 వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

# సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు



మొదటి పేజీ తరువాయి

సేవలపై అవగాహన ఏర్పడుతుందని ఆయన అన్నారు. మంగళవారం సచివాలయంలో సీఎస్ రామకృష్ణారావు అధ్యక్షతన రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. రాష్ట్రంలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ హాస్టల్స్ సౌకర్యాలపై చర్చించారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పేట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇక వారికి అందించే సరుకుల క్వాలిటీ విషయంలో ఎలాంటి రాజీపడొద్దని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, అందుకు తగ్గట్టుగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సీఎస్ అధికారులకు సూచించారు.

# సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

## రాజీవ్ యువ వికాసం స్కీమ్‌పై భట్టి

**భద్రాద్రి కొతగూడెం, మే 13 :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్‌పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్‌లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు. సిబిల్ స్కోర్‌తో రాజీవ్ వికాసం స్కీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ స్కీమ్‌కు సంబంధించి మండల స్థాయిలో ప్రాసెస్‌ను ప్రారంభమైందని.. జూన్ రెండవ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువత తలెత్తుకొని బతికెందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చామని చెప్పారు. మంగళవారం భద్రాద్రి కొతగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్ భారత దేశంలోనే ఎక్కడ లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ఒక వరం లాంటిదన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని మండిపడ్డారు. గత పది సంవత్సరాలు తెలంగాణ యువత నిరాశ నిస్పృహల్లో బతికిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. మిగిలిన ఉద్యోగాల భర్తీకి కోసం జాబ్ క్యా లెండర్ ప్రకటించామని గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని తులారం ప్రాజెక్ట్, బయ్యారం పెద్ద చెరువు మరమ్మత్తులతో పాటు ఇల్లందు ప్రాంతంలో సర్వే చేసి ని వేదికను తయారుచేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లం దించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.



# ఐటీ కమిషనర్ విషయంలో కీలక అంశాలు

## లంచంగా రూ.2.5కోట్ల విలువైన ప్లాట్ రిజిస్ట్రేషన్

**హైదరాబాద్, మే 13:** ఇటీవల ముంబయిలో సీబీఐకి చిక్కిన హైదరాబాద్ ఆదాయపు పన్ను కమిషనర్ జీవన్‌లాల్ కేసు దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. అతను రూ.70 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సంగతి తెలిసిందే. ముంబయికి చెందిన ఎన్‌డీడబ్ల్యూ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ.2.5కోట్ల విలువైన ప్లాట్‌ను లంచంగా తీసుకున్నట్లు తేలింది. ఖమ్మం జిల్లాకు చెందిన బినామీ దండెల్ వెంకటేశ్వరుల పేరిట ఆ ప్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేయించినట్లు- అధికారులు గుర్తించారు. అంతేకాకుండా ముంబయిలోని మరో రెండు సంస్థల నుంచి రూ.35 లక్షలు లంచం తీసుకున్నట్లు- సీబీఐ గుర్తించింది. ఈ సొమ్మును హవాలా ద్వారా స్వీకరించినట్లు- దర్యాప్తు బృందం ఆధారాలు సేకరించింది. షాపూర్జీ పల్లోంజీ నిర్మాణ సంస్థ ట్యాక్సేషన్ ఫైల్ పెండింగ్‌ను క్లియర్ చేసేందుకు రూ.1.20 కోట్లు- లంచం డిమాండ్ చేసినట్లు సీబీఐకి స్పష్టమైన సమాచారం ఉంది. ఇద్దరు మధ్యవర్తుల ద్వారా రూ.15 లక్షలు లంచం తీసుకున్న జీవన్ లాల్.. మరో రూ.70 లక్షలు తీసుకుంటుండగా పక్కా ఆధారాలతో సీబీఐ అధికారులు పట్టుకున్నారు. ఈ వ్యవహారంలో మొత్తం 15 మందిపై సీబీఐ అధికారులు కేసులు నమోదు చేశారు. లంచం ఇచ్చిన వారిని కూడా నిందితులుగా చేర్చారు.

# గొంతులో మటన్ ముక్క ఇరుక్కుని మృతి

**మహబూబాబాద్, మే 13 :** గొంతులో మటన్ ముక్క ఇరుక్కొని అస్వస్థతకు గురై వృద్ధుడు మృతిచెందిన ఘటన మంగళవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తతండాలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట శివారు డీసీ తండాకు చెందిన జాటోత్ లక్ష్మణ్(68) కొత్త తండాలో దుర్గా మాత పండుగ కోసం బంధువుల ఇంటికి వచ్చాడు. భోజనం చేసే క్రమంలో ఎముక ముక్క గొంతులో ఇరుక్కోవడంతో హుటాహుటిన ప్రభుత్వ దవాఖానకు తరలిస్తున్న సమయంలో మృతిచెందాడు. లక్ష్మణ్ మృతితో డీసీ తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

మానేరు
జనత
తెలుగు దినపత్రిక
ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
బుధవారం 14 మే 2025


# కాశ్మీర్ విషయంలో విధానం యధాతథం

- కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం అంగీకరించబోం
- పివోకెను ఖాళీ చేయించాలన్నదే భారత్ విధానం
- విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్



**న్యూఢిల్లీ, మే 13:** ఆపరేషన్ సింధూర్‌పై భారత విదేశాంగ శాఖ మంగళవారం కీలక ప్రకటన చేసింది. జమ్మూ కాశ్మీర్ విషయంలో భారత్ విధానంలో ఎటువంటి మార్పు లేదని స్పష్టం చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను ఖాళీ చేయించాలన్నదే భారత్ విధానమని భారత విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ కుండబద్దలు కొట్టారు. కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం అవసరం లేదని స్పష్టం చేశారు. ద్వైపాక్షిక విధానంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తోందని రణ్‌ధీర్ జైస్వాల్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణపై డీజీఎంవోల సమావేశంలో చర్చించామని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. మే 10వ తేదీన పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ నుంచి ఫోన్ వచ్చిందని చెప్పారు. ఆ క్రమంలో ఈ భేటీలో కాల్పుల విరమణపై నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కాల్పుల విరమణ ప్రతిపాదత పాకిస్థాన్ నుంచే వచ్చిందన్నారు. జమ్మూ కాశ్మీర్ విషయంలో ఎలాంటి మార్పులు లేవని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ జరుగుతోన్న సమయంలో భారత్, అమెరికా నాయకులు మాట్లాడారని గుర్తు చేశారు. అయితే ఇందులో వాణిజ్యపరమైన అంశాలపై చర్చ జరగలేదని చెప్పారు. ఇక సింధూ నది జలాల ఒప్పందంపై సస్పెన్షన్ కొనసాగుతుందన్నారు. కాశ్మీర్‌పై తమ విధానం మారలేదని తెలిపారు. కాశ్మీర్ అంశంపై ద్వైపాక్షింగా చర్చిస్తామని పేర్కొన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పైనే చర్చలు ఉంటాయని ఆయన వివరించారు. టిఆర్ఎఫ్ లష్కరితోయోబా అనుబంధ సంస్థ అని తెలిపారు. దీనిపై అంతర్జాతీయంగా నిషేధం విధించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని వదిలివేయడం అనేది మిగిలి ఉన్న విషయమని రణధీర్ జైస్వాల్ తెలిపారు.




# నేను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను

## కేసీఆర్ ఆదేశాలు తప్పకుండా పాటిస్తా

## పార్టీ మారడం అన్న ప్రచారంలో నిజం లేదు:

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**హైదరాబాద్, మే 13:** భారాసలో ఎలాంటి విభేదాలు లేవని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను. కేసీఆర్ తర్వాత కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తా. గతంలో కూడా ఈ అంశంపై చాలాసార్లు స్పష్టత ఇచ్చా. కార్యకర్తగా కేసీఆర్, పార్టీ ఆదేశాలను పూర్తిగా పాటిస్తా. కేసీఆర్ నిర్ణయాలకు పూర్తిగా కట్టుబడి ఉంటానని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కార్యకర్తగా మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తాను పార్టీ మారుతున్నట్టు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. ఈ మేరకు హరీష్ రావు మాట్లాడుతూ.. కెసిఆర్ మా అధ్యక్షుడు.. ఆయన చెప్పింది నేను తూ.చా. తప్పకుండా పాటిస్తానని అన్నారు. ఈ మాట తాను ఇప్పటికే చాలా సార్లు చెప్పానని.. ఎన్ని సార్లు అడిగిన ఇదే చెప్తానన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవన్నారు. కెటిఆర్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే.. తప్పకుండా స్వాగతిస్తానని చెప్పారు. ఒక కార్యకర్తగా పార్టీ నిర్ణయాన్ని, కెసిఆర్ నిర్ణయాన్ని ఎప్పుడు శిరసావహిస్తానని హరీష్ రావు క్లారిటీ- ఇచ్చారు.



# దేశంలో తుర్కియా వ్యతిరేక నినాదం

## ఆ దేశ యాపిల్ల అమ్మకాలపై నిషేధం


**పుణె, మే 13:** పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్‌కు తుర్కియే అనుకూలంగా వ్యవహరించడం పై దేశవ్యాప్తంగా వ్యతిరేకత వస్తోంది. దీంతో టర్కీ ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై మనదేశంలో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. 'బాయ్‌కాట్ తుర్కియే' పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరిగింది. తాజాగా 'బ్యాన్ తుర్కియే' అంటూ పలువురు వ్యాపారులు కూడా ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను విక్రయించేందుకు నిరాకరిస్తున్నారు. పాక్‌తో ఉద్రిక్త పరిస్థితుల వేళ దేశంలో బాయ్‌కాట్ తుర్కియే నినాదం ఊపందుకుంది. ఈ క్రమంలో తాజాగా పుణెలోని వ్యాపారులు కూడా ఆ దేశం యాపిల్‌లను బహిష్కరిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్‌లో అవి కనిపించకుండా పోతున్నాయి. స్థానికులు కూడా ఇతర ప్రదేశాల నుంచి దిగుమతయ్యే పండ్లను తీసుకుంటున్నారు. పుణెలో మార్కెట్‌లో తుర్కియే యాపిల్‌ల సీజన్ టర్నోవర్ రూ.1000 నుంచి 1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. దీంతో వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ప్రభుత్వానికి, సాయుధ బలగాలకు సంఘీభావంగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొంటున్నారు. యాపిల్‌లను అక్కడ నుంచి దిగుమతి చేసుకునే బదులు హిమాచల్, ఉత్తరాఖండ్, ఇరాన్, ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తున్నామని చెబుతున్నారు. మరోవైపు, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత కుల్‌దీప్ సింగ్ రాథోడ్ కూడా తుర్కియే తీరుపై ఇటీవల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 2023లో భీకర భూకంప సమయంలో 'ఆపరేషన్ దోస్త్' ద్వారా భారత్ టర్కీ దేశానికి ఎంతో సాయం చేసిందని, అయినప్పటికీ ఆ దేశం దౌత్య ద్రోహానికి పాల్పడిందని ఆరోపించారు. ఈ సందర్భంగా అక్కడి దిగుమతులపై నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. ఇదిలాఉంటే, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు సైనిక విమానాలు, యుద్ధనౌకను తుర్కియే పంపించినట్లు- వార్తలు వచ్చాయి. ఆ ఆయుధాలనే భారత్‌పై పాకిస్థాన్ ప్రయోగిస్తోందని సమాచారం. పహల్గాం దాడి జరిగిన తర్వాత ముస్లిం దేశాల్లో తుర్కియే, అజర్ బైజాన్ మాత్రమే పాక్‌కు మద్దతిస్తూ ప్రకటనలిచ్చాయి. కశ్మీర్ అంశంలో గతంలో ఎర్డోగాన్ అనేక సార్లు అంతర్జాతీయ వేదికలపై బహిరంగంగా భారత్‌పై విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా దేశంలో నిరసనలు వస్తున్నాయి. తుర్కియా వస్తువును బహిష్కరించాలన్న పిలుపు ఊపందుకుంది.

# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

## ప్రయాణికులను దింపేసి తనిఖీలు

**కోల్‌కతా, మే 13 :** విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు కాల్ రావడంతో కోల్‌కతాలోని నేతాజీ శుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైఅలర్ట్ ప్రకటించారు. ముంబైకి వెళ్లనున్న ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్టు గుర్తు తెలియని వ్యక్తి కాల్ చేయడంతో భద్రతా దళాలు వెంటనే అప్రమత్తమయ్యాయి. ప్రయాణికులను విమానం నుంచి దింపేసి తనిఖీలు నిర్వహించాయి. ప్రయాణికులంతా విమానంలో కూర్చున్న తరువాత ఈ కాల్ వచ్చిందని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 1.30గంటలకు విమానం టేకాఫ్ అవ్వాల్సి ఉందని వివరించారు. ఈలోపు బెదిరింపు కాల్ రావడంతో ఎమర్జెన్సీ ప్రొటోకాల్ ప్రకారం మొత్తం 195 మంది ప్రయాణికులను కిందకు దింపి విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించినట్టు- వివరించారు. ఆపరేషన్ సిందూర్ తరువాత ఎయిర్-పోర్టులకు ఇలాంటి బెదిరింపు కాల్ రావడం ఇది రెండోసారి. అంతకుమునుపు మే 6న ముంబై ఎయిర్‌పోర్టుకు కూడా ఇలాంటి బెదిరింపు కాల్ వచ్చింది. చండీగఢ్ నుంచి రానున్న ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్టు- గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి చెప్పారు. ఆ తరువాత తనిఖీల సందర్భంగా అది నకిలీ కాల్ అని తేలింది.







# కుటుంబ సమేతంగా సీఎంను కలిసిన సమాచార కమిషనర్లు

**హైదరాబాద్, మే 13 :** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సమాచార కమిషనర్లుగా నియమితులైన నలుగురు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరంతా కుటుంబ సమేతంగా కలిసి సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్ తమ కుటుంబాలతో సిఎంను కలవడం విశేషం. వారికి సిఎం అభినందనలు తెలిపారు.

# నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు నష్టం




**ముంబయి, మే 13:** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో సోమవారం దూసుకెళ్లిన భారత్ సూచీలు.. మంగళవారం భారీ నష్టాలు చవిచూశాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం ఇందుకు కారణం. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, రిలయన్స్ వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ, ఇన్ఫోసిస్, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ కలిసి సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు- క్షీణించడంలో భూమిక పోషించాయి. ఐటీ-స్టాక్స్‌లోనూ లాభాల స్వీకరణతో టీ-సీఎస్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో మ-ునిగిశాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1300 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 24,600 స్థాయి దిగువకు చేరింది. సెన్సెక్స్ 82,249.60 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,043.69 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1281.68 పాయింట్ల నష్టంతో 81,148.22 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 346.35 పాయింట్ల నష్టంతో 24,578.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.33గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, టెక్ మహీంద్రా షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీ-సీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. నాలుగేళ్లలో ఎన్నడూ లేని రీతిలో నిన్న సెన్సెక్స్, నిఫ్టీ దూసుకెళ్లాయి. కానీ, ఎఫ్ఐఐ, డీఐఐలు కలిపి కొనుగోలు చేసింది రూ.2694 కోట్ల విలువైన ఈక్విటీ-షేర్లు మాత్రమే. రి-టైల్, హెచ్ఎన్ఐల కొనుగోళ్లు జరిపారు. ఈ నేపథ్యంలో నేడు గరిష్ఠాల వద్ద ప్రాఫిట్ బుకింగ్ కనిపించింది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయంగా పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. కానీ మన మార్కెట్‌కు నెగిటివ్‌గా మారింది. ఆ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగితే భారత్‌కు పరోక్షంగా లాభమన్న అంచనాలు ఇన్నాళ్లు ఉన్నాయి. తాజా పరిణామాలు కొంతమేర దాన్ని నీరుగార్చాయి. భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ 65 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతోంది. చమురు దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ఇది ప్రతికూల అంశం కావడం కూడా సూచీల నష్టాలకు మరో కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కండి

## వరంగల్ నేతలకు కెటిఆర్ పిలుపు



**హైదరాబాద్, మే 13:** తెలంగాణ రాష్ట్రాన్ని పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు వివరించండి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో నిర్వహించిన కీలక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. వాగు దాటే దాక ఓడ మల్లన్న.. వాగు దాటినంక బోడి మల్లన్న అన్నట్టు- రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన ఉందన్నారు. వరంగల్ సభతో కాంగ్రెస్ అంతానికి ఆరంభం మొదలైంది.. కాంగ్రెస్ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ఎదుదుర్కొం టుందని కేటీఆర్ తెలిపారు. అయితే, రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తృతంగా పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతుందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో నెలకున్న సమస్యలను ప్రజలకు తెలిసేలా బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని కేటీఆర్ వెల్లడించారు.

# డీఎస్పీ ఇంట్లో వంద బుల్లెట్లు లభ్యం

**హైదరాబాద్, మే 13 :** ప్రజలకు అండగా ఉంటూ అక్రమాలను అరికట్టాల్సిన పోలీసు అధికారులే అవినీతికి పాల్పడుతున్నారు. లంచాలకు అలవాటు- పడి పేద ప్రజలను వేధిస్తున్నారు కొందరు పోలీసు అధికారులు. తాజాగా ఓ డీఎస్పీ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. సూర్యాపేట డిఎస్పి పార్థసారథి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. దీంతో హయత్ నగర్‌లోని ఆయన నివాసంతో పాటు- మరికొన్నిచోట్ల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. డీఎస్పీ పార్థసారథి ఇంట్లో అక్రమంగా 100 బుల్లెట్లు- ఉన్నట్లు- గుర్తించారు. అంతేకాకుండా, ఆయన ఇంట్లో భారీగా ఆస్తులకు సంబంధించిన పలు డాక్యుమెంట్లను కూడా గుర్తించారు. ఇల్లీగల్గా బుల్లెట్స్ ఉండడంతో ఏసీబీ అధికారులు హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉ-ూ పార్థసారథిపై హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# కాల్పుల విరమణపై విమర్శలు తగవు!

యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపారు. అమెరికా పెత్తనమేంటి..? ఎవరిని అడిగి కాల్పులు ఆపారు.. ఎందుకు పాక్‌పై పూర్తిస్థాయి దాడికి పూనుకోలేదు. పాక్ జుట్టు చేతికి అందే సమయంలో మోడీ లొంగిపోయారు. ఇలా రకరకాల ప్రశ్నలు ఇప్పుడు మోడీ లక్ష్యంగా సంధిస్తున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ వారు ఓ అడుగు ముందుకు వేసి ఆనాడు ఇందిరా గాంధీ ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గలేదని, నాటి ఆమె ప్రసంగాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. నిజానికి మోడీ అమెరికా లేదా, పాక్‌కు తలొగ్గారని ఎవరైనా అనుకుంటే భ్రమే అవుతుంది. ఎందుకంటే ఆయన ప్రసంగం విన్నవారు ఈ భ్రమల నుంచి బయటపడాలి. మోడీ ఎక్కడా రాజీపడలేదు. అలాగే పాకిస్థాన్‌కు గతంలో కన్నా గట్టి దెబ్బ కొట్టారు. అంతే కాకుండా కాచుకో అని హెచ్చరించారు. తోక ఝాడిస్తే పాక్ మసవుతుందని నిరూపించారు. ఉగ్రవాదులను ఉసిగొల్పితే నేరుగా పాక్‌పై దాడి చేస్తామని హెచ్చరించారు. ఇక ఇందిర విషయానికి వస్తే..1971లో బంగ్లాదేశ్ విముక్తితో బాగుపడ్డది బంగ్లా తప్ప భారత్ కాదు. కొత్తగా దేశం అవతరించింది. అదికూడా మనకు పక్కలో బల్లెంలా తయారయ్యిందని ఇటీవలి ఘటనలు రుజువు చేస్తున్నాయి. అక్కడా హిందువులను ఊచకోత కోశారు. కనీస కృతజ్ఞత లేకుండా బంగ్లాదేశం నేతలు వ్యవహరిస్తున్నారు. ఇకపోతే ఆనాటి యుద్ధం లో 93వేల మంది పాక్ సైనికులు పట్టుబడితే ఉదారంగా వదిలేశారు. ఆనాడే పట్టుబట్టి పివోకెను స్వాధీన పరచుకునే అవకాశం ఉన్నా వదిలిపెట్టారు. ఇదీ ఇందిరాగాంధీ నిర్వాకం. ఆనాడు గట్టిగా బుద్ది చెబితే ఇప్పుడు భారత్‌కు ఉగ్రవాదుల సమస్యలు వచ్చేవి కావు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకుంటే మంచింది. అన్నింటికన్నా ముఖ్య విషయమేంటంటే ఆపరేషన్ సింధూర్ కేవలం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు మాత్రమే ఉద్దేశించినది. ఈ క్రమంలో పాక్ కాల్పులకు తెగబడగా మన సైనిక దళాలు మరో అడుగు ముందుకు వేసి పాక్‌ను చావుదెబ్బ కొట్టాయి. మరో వందేళ్లయినా కోలకుకోకుండా సర్వనాశనం చేశాయి. పహల్గాంలో ఉగ్రమూకలు కర్కశంగా దాడి చేసి 26 మందిని హతమార్చిన తర్వాత రగిలిపోయిన ప్రధాని పాకిస్థాన్‌పై దాడికి త్రివిధ దళాలను సిద్ధంచేసి ప్రతిదాడులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి మోడీ తీసుకున్న నిర్ణయాలను ప్రపంచంతో పాటు దేశం కూడా శ్లాఘిస్తోంది. ఇంటా బయటా ఆయన ప్రతిష్ఠ అమాంతంగా పెరిగింది. పహల్గాంలో యాత్రికుల మతం తెలుసుకొని మరీ పురుషులను మాత్రమే చంపి మన మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేయడంతో దేశ ప్రజలందరిలోనూ ప్రతీకారేచ్ఛ రగిలిపోయింది. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని దేశ ప్రజలంతా నినదించారు. దీంతో ఇదే అదనుగా భావించిన ప్రధానమంత్రి... పాక్‌పై ప్రారంభించిన ప్రతిదాడులకు 'ఆపరేషన్ సిందూర్' అని వ్యూహాత్మకంగా నామకరణం చేశారు. ఏ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేయబడిందో అదే సిందూరం పేరిట ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు. ప్రధాని మోడీ చతురతకు ఇది నిదర్శనంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో లక్ష్యం నెరవేరింది. పాక్ గడ్డపై 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. తరవాత పాక్ దీనికి కట్టుబడి అభినందించకుండా ఉగ్రవాదులకు అండగా నిలిచింది. అకారణంగా భారత్‌పై కాల్పులకు తెగబడింది. దీంతో భారత్ ధీటుగా సమాధానం ఇవ్వండంతో చివరకు దానికి చావుదెబ్బ తప్పలేదు. ఎయిర్‌బేస్‌లు దెబ్బతిన్నాయి. అణుస్థావరంపై దాడి జరిగింది. చివరకు కోలుకోలేని స్థితిలో కాళ్లబేరానికి వచ్చింది. మనం నేరుగా చెబితే ఒప్పుకోమన్న భయంతో అమెరికాను వేడుకుంది. అమెరికా ద్వారా పాకిస్థాన్ రాయబారాలు నడిపి కాల్పుల విరమణకు ఒప్పించింది. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అనూహ్య రీతిలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఇది ఒకరకంగా శుభ పరిణామంగా చూడాలి. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ ముగియలేదని మోడీ తేల్చారు. సైన్యం కూడా తేల్చింది. ఏమాత్రం అల్లరి జరిగినా ఈసారి దాడికి రెడీగా ఉంటామని, సింధూర్ ముగియలేదని తేల్చి చెప్పాం. ఉగ్రవాదాన్ని, చర్చలను ఒకేగాటిన కట్టలేమని చెప్పారు. నీళ్లను రక్తాన్ని కలిపి పారించలేమన్నారు. పివోకె, ఉగ్రవాదంపైనే తదుపరి చర్చలని కూడా మోడీ తేల్చారు. ఇవి గ్రహించకుండా పాక్పై కాల్పుల విరమణ గురించి విమర్శలు చేసేవారు గతాన్ని, ప్రస్తుతాన్ని గమనించి మాట్లాడితే మంచిది. ఇకపోతే పాక్ ఉగ్రవాదులు మత ప్రాతిపదికన మారణహోమం సృష్టించడం ద్వారా మన దేశంలో హిందువులను సంఘటితం చేశారు. ఫలితంగా ప్రధాని మోదీ అత్యంత శక్తిమంతమైన నేతగా అవతరించారు. మాకు మోదీ ఉన్నారన్న ధీమాలో ఇప్పుడు దేశ ప్రజలు ఉన్నారు. పాకిస్థాన్ గడ్డపై తిష్ఠవేసిన దాదాపు వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టగలగడం మన దేశం సాధించిన విజయం. గతంలో పాకిస్థాన్‌పై మన దేశం రెండు పర్యాయాలు యుద్ధం చేయవలసి వచ్చింది. ఈ రెండు సందర్భాలలోనూ భారత దేశానిదే పైచేయి అయింది. కానీ ఇప్పుడు ఉన్నంతగా ఆనాడు పరిస్థితులు అనుకూలించలేదు. ఆనాడే పివోకేను ఇస్తేనే సైనికులను వదులుతామని ఇందిర చెప్పివుంటే సమస్య ఇంతదాకా వచ్చేది కాదు. భారత్‌తో నేరుగా తలపడి నెగ్గే పరిస్థితి లేనందున ఉగ్ర మూకల ద్వారా మన దేశంలో అలజడులు సృష్టించే ప్రయత్నం పాకిస్థాన్ చేస్తోంది. ఈ క్రమంలో పాక్‌లో తిష్ఠ వేసిన ఉగ్రవాదులు మరింత శక్తిమంతులుగా మారారు. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ ద్వారా ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నారు. ఫలితంగా పాక్ మిలటరీకి, ఉగ్రవాద సంస్థలకు మధ్య విడదీయరాని బంధం ఏర్పడింది. తాము శత్రు దేశంగా పరిగణించే భారత్‌ను ఏదో చేయాలన్న దుగ్ధతో పాకిస్థాన్ తన తల కొరివిని తానే పెట్టుకుంటోంది. ఈ క్రమంలో ఇప్పుడు పహల్గామ్ దాడి తరవాత ఇక పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి దూకుడుగా భారత్‌పై దాడికి దిగే ఛాన్స్ తక్కువ. భారత్ అమ్ముల పొది ఏమిటో పాక్‌కు తెలిసి వచ్చింది. మళ్లీ ఇలాంటి ప్రయత్నం చేస్తే పాక్ ముక్కచెక్కలు కాక తప్పదు. అందుకు మోడీ వ్యూహంతోనే ఉంటారు. భారత రక్షణ దళాలు కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సిద్దంగా ఉన్నాయి. ఇక్కడ అమెరికాకు తలొగ్గి సిందూర్‌ను నిలిపివేశారన్న విమర్శల నుంచి బయటపడి దేశం మొత్తంగా ఒక్కటే అన్న నినాదంతో ముందుకు సాగాల్సి ఉంది.

# ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే

మొదటి పేజీ తరువాయి

'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణు బ్లాక్‌మెయిల్‌ను అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశాం. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.. మన విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాని నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం అని ప్రధాని ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మన భద్రతా బలగాలు ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ మే 9, 10వ తేదీల్లో దాడులకు యత్నించింది. అయితే వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. దాయాది టార్గెట్ చేయాలని యత్నించిన వాటిలో ఆదంపుర్ వైమానిక స్థావరం కూడా ఒకటి. ఈ ఉదయం నేను ఆదంపుర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారని ఎక్స్ వేదికగా మోదీ రాసుకొచ్చారు. అలాగే వారితో దిగిన చిత్రాలను షేర్ చేశారు. అక్కడికి వెళ్లి పాక్ చేసిన తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి భుజం తట్టారు.



ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. ఆ సమయంలో ఆయన ధరించిన టోపీపై త్రిశూల్ చిత్రం కనిపించింది. ఆపరేషన్ సిందూర్ గురించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మరుసటిరోజు మోదీ ఈ పర్యటన చేపట్టారు. నిన్న ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని వెల్లడించిన సంగతి తెలిసిందే. నవయుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండె పైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, ముమ్ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబ సభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికి పైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు- ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని స్పష్టంచేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయం తీసుకోడాని-కై-నా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ షేర్ చేసిన చిత్రాల్లో చెక్కు చెదరకుండా ఉన్న ఎస్-400 రక్షణ వ్యవస్థ కనిపించింది. ఆదంపుర్‌లోని ఎస్-400 స్థావరాన్ని ధ్వంసం చేశామని పాక్ ప్రచారం చేసింది. భారత్‌లోని కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్తు.. సైబర్ వ్యవస్థలపై దాడి చేసి ధ్వంసం చేశామని చెప్పింది. ఇదంతా హేయమైన దుష్ప్రచారం అని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఎయిర్‌బేస్‌కు వెళ్లి మోదీ దాయాది తప్పుడు ప్రచారానికి చెక్ పెట్టారు. అలాగే భద్రతాబలగాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ పర్యటన ద్వారా గట్టి సందేశం ఇచ్చారు.

# ఆపరేషన్ సిందూర్‌తో భారీగా నష్టం

## మెల్లగా వాస్తవాలు అంగీకరిస్తున్న పాక్

## 11మంది సైనికులు చనిపోయారన ఆర్మీ వెల్లడి

**ఇస్లమాబాద్, మే 13:** పహల్గామ్ దాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యల కారణంగా పాకిస్తాన్ భారీ నష్టాలను చవిచూసింది. ఆపరేషన్ సిందూర్‌లో, పాకిస్తాన్‌లో పెంచి పోషించిన అనేక మంది భయంకరమైన ఉగ్రవాదులను నాశనం చేశారు. ఆ తర్వాత పాక్ భారత్ పై దాడి చేసింది. భారత్ జరిపిన ప్రతీకార దాడుల్లో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. పాకిస్తాన్ స్వయంగా దీనిని అంగీకరించింది. భారత సైన్యం జరిపిన దాడిలో 11 మంది పాకిస్తాన్ సైనికులు మరణించగా, 78 మంది గాయపడ్డారని పాకిస్తాన్ ఆర్మీ మీడియా విభాగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. పహల్గామ్ దాడి తర్వాత ఉగ్రవాదులను నిర్మూలిస్తామని భారత్ ప్రతిజ్ఞ చేసి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించినప్పుడు భారత్, పాకిస్తాన్ మధ్య సైనిక ఘర్షణ జరిగింది. ఈ దాడిలో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. డాన్ వార్తాపత్రిక ప్రకారం, మరణించిన పాకిస్తాన్ ఆర్మీ సైనికులలో నాయక్ అబ్దుల్ రెహ్మాన్, లాన్స్ నాయక్ దిలావర్ ఖాన్, లాన్స్ నాయక్ ఇక్రముల్లా, నాయక్ వకార్ ఖలీద్, సిపాయి ముహమ్మద్ ఆదిల్ అక్బర్, సిపాయి నిసార్ ఉన్నారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్‌లోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసింది. వైమానిక దాడిలో అనేక ఉగ్రవాద శిబిరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు, ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్తాన్ ప్రభుత్వం, పాకిస్తాన రాజకీయ నేతలు తప్పుడు కథనాలను చెబుతూనే వస్తున్నారు. ఈ యుద్ధంలో పాకిస్తాన్ విజయం సాధించిందంటూ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పాడు. మరోవైపు, పాక్ వ్యాప్తంగా విక్టరీ ర్యాలీలు తీస్తున్నారు. ఈ ర్యాలీల్లో మాజీ క్రికెటర్ ఆఫ్రిదితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ ఓ వైపు క్లియర్‌గా శాటిలైట్ చిత్రాలతో పాకిస్తాన్‌కి జరిగిన నష్టాన్ని చూపిస్తుంటే, మరోవైపు తమకు ఏం కాలేదు, భారత్ తీవ్రంగా నష్టపోయిందని ఒక ఫేక్ ప్రచారాన్ని పాకిస్తాన్ చేస్తోంది. ఇదెలా ఉంటే, తాజాగా పాకిస్తాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ మాట్లాడుతూ.. భారత్ తమ 11 వైమానిక స్థావరాలపై క్షిపణి దాడి చేసినట్లు- అంగీకరించారు. భారతదేశంతో జరిగిన ఘర్షణల్లో పాకిస్తాన్ విమానాలు దెబ్బతిన్నట్లు- చెప్పాడు. పాకిస్తాన్ జెట్‌ని భారత్ కూల్చినట్లు స్పష్టమైన ఆధారాలతో వెల్లడించింది. అయితే, ఇషాక్ దార్ మాత్రం తమ జెట్ స్వల్పంగా దెబ్బతిన్నట్లు- అంగీకరించారు. భారత పైలట్ ఎవరూ కూడా పాకిస్తాన్ వద్ద లేరని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని చాలా కీలమైన ఎయిర్ బేస్‌లపై భారత్ తీవ్రంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారుజామున రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తో సహా సర్గోదా, రఫికీ, జకోబాబాద్, స్కర్దు వంటి ఎయిర్ బేస్‌లపై విరుకుపడింది. మొత్తంగా భారత్ పాక్‌కి చెందిన 11 వైమానిక స్థావరాలను దెబ్బతీసింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన తర్వాత 35-40 మంది పాకిస్తాన్ సైనిక సిబ్బంది మరణించినట్లు- భారత డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

# కాశ్మీర్‌లో మళ్లీ ఉగ్రవాదుల ఏరివేత

## ముగ్గురు ఉగ్రవాలను మట్టుపెట్టిన బలగాలు

**శ్రీనగర్, మే 13:** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత సైన్యం ఉగ్రవాదులను మట్టుపెట్టే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సింధూర్ నిర్వహించి.. పాకిస్థాన్, పిఒకెలలోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి చేసింది. మరోవైపు భద్రతా బలగాలు భారత్‌లో తలదాచుకున్న ఉగ్రవాదలను అంతం చేస్తున్నారు. తాజాగా జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. షోపియాన్ ప్రాంతంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఈ ఘటనలో మరో ఇద్దరు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. తొలుత కుల్గాం ప్రాంతంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. అవి అలా పెరుగుతు పోషియాన్ వరకూ విస్తరించాయి. ఉగ్రవాదలను హతం చేసేందుకు ఆర్మీ, పారామిలిటరీ బలగాలు కొన్ని గంటలుగా కృషి చేసాయి. ఈ క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. తొలుత కుల్గాం ప్రాంతంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. తర్వాత అవి షోపియాన్‌కు విస్తరించాయి. ఆ ఉగ్రవాదులు లష్కరే తోయిబా గ్రూప్‌నకు చెందినవారిగా తెలుస్తోంది.

# పంజాబ్‌లో కల్తీ మద్యానికి 15మంది బలి

**చండీఘడ్, మే 13:** అమృత్‌సర్‌లోని మజితా ప్రాంతంలో కల్తీ మద్యం సేవించి 15 మంది మరణించగా, మరో ఆరుగురు ఆసుపత్రి పాలయ్యారు. ఈ ఘటనలో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై అమృత్‌సర్ ఎస్ఎస్పీ మనీందర్ సింగ్ మాట్లాడుతూ.. మజితాలో సోమవారం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో కల్తీ మద్యం సేవించి ప్రజలు చనిపోతున్నారని మాకు సమాచారం అందింది. మేము వెంటనే చర్యలు తీసుకుని నలుగురిని అరెస్టు చేశాం. ప్రధాన సరఫరాదారు ప్రబ్జీత్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నాం. విచారణ సమయంలో ప్రబ్జీత్ సింగ్.. కింగ్‌పిన్ సరఫరాదారు సహబ్ సింగ్ పేరు చెప్పాడు. అతన్ని కూడా అదుపులోకి తీసున్నామని.. ఈ మద్యాన్ని ఎవరి నుండి కొనుగోలు చేశాడో అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాము. ఈ విషాద సంఘటన తర్వాత కల్తీ మద్యం సరఫరా, తయారీలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పంజాబ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. తయారీదారుల కోసం పోలీసులు అనుమానిత ప్రదేశాలపై దాడులు చేస్తున్నారు.

# జస్టిస్ట సంజీవ్ ఖన్నా పదవీ విరమణ

**న్యూఢిల్లీ, మే 13:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీకాలం మంగళవారంతో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యలాపాలు ముగిసిన తర్వాత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జస్టిస్ ఖన్నా మాట్లాడారు. తదుపరి ఎటువంటి అధికారిక పదవులను చేపట్టనని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థలోనే ఏదైనా చేయాలనుకుంటున్నానని చెప్పారు. మరోవైపు జస్టిస్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా గతేడాది నవంబర్ 11 బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్‌ఆర్‌ఖన్నా సమీప బంధువు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జీగా నియమితులైన జస్టిస్ ఖన్నా.. ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా ఉన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, నవంబర్ 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టారు. ఖన్నా పదవీవిరమణతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ మే 14న బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నూతన సీజేఐతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీనియారిటీ పరంగా తన తర్వాత స్థానంలో ఉన్న జస్టిస్ గవాయ్ పేరును.. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గతంలోనే సిఫారసు చేయడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 6 నెలలకుపైగా సీజేఐ పదవిలో కొనసాగనున్న జస్టిస్ గవాయ్.. నవంబరు 23న పదవీ విరమణ చేస్తారు. 2019 మే 24న సుప్రీంకోర్టుకు పదోన్నతిపై వచ్చిన జస్టిస్ గవాయ్ సీజేఐగా ఆరు నెలలకుపైగా కొనసాగుతారు. 2025 నవంబర్ 23న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ కావడం విశేషం. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించిన జస్టిస్ గవాయ్.. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు. 2003 నవంబర్ 14న బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

## నేడు సుప్రీం చీఫ్ జస్టిస్‌గా గవాయ్ ప్రమాణం

## రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము



# హుజురాబాద్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వండి

**మంత్రి పొంగులేటిని కలిసిన కాంగ్రెస్ నేత ప్రణవ్**



హుజురాబాద్, మే 13 జనతా న్యూస్: హుజురాబాద్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కల్పించాలని, ఇప్పటికే మంజూరైన ఇళ్ళతో పాటు రెండవ విడుత ఎక్కువ సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ కోరారు. మంగళవారం మంత్రి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రితో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించామని, అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇంటి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క లబ్ధిదారునికి కూడా ఇల్లు ఇవ్వలేదని మండిపడ్డారు. డబుల్ బెడ్ రూమ్ పేరుతో నిరుపేద జనాన్ని మభ్యపెట్టారని, ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారని విమర్శించారు. తాము ప్రజలకు మంచి చేయాలని ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే రాజకీయ ఉనికి కోసం ఆటంకాలు సృష్టించాలని ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. దళితులకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో మొదటి ప్రాధాన్యత ఇస్తామని, ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, దళారులను నమ్మవద్దని, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# చెత్తకుండీలలో.. శిశువులను పడేయొద్దు

**హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ ప్రారంభం**




హుజురాబాద్, మే 13 జనతా న్యూస్: కొంతమంది పుట్టిన శిశువులను చెత్తకుండీలలో, రోడ్లపై, ముళ్ళకంపల్లో, చెట్ల పొదల్లో పడేసి వెళ్లే అమానవీయ సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రెడిల్ బేబీ సెంటర్లను ప్రారంభించారు. ఎవరైనా శిశువులను వద్దనుకునేవారు ముళ్ళపదల్లో వేయకుండా ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన ఊయలలో వేసి వెళ్లవచ్చు. వారి బాగోగులను వైద్య సిబ్బంది ప్రభుత్వ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఇకపై చూసుకుంటుంది. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం హుజురాబాద్ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, సూపరింటెంట్ రాజేందర్ రెడ్డి కలిసి సంయుక్తంగా.. ఊయల (క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్) పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ అనాధ శిశువులకు ప్రభుత్వం అభయమిస్తుందని పసి పిల్లల ప్రాణాలకు భరోసా కల్పిస్తుందని పురిటి బిడ్డలను ముళ్ళ పొదలు చెత్తకుండీల పాలు చేసేవారు మానవత్వంతో ఆలోచించి ఊయల పథకాన్ని వినియోగించుకోవాలని పసిబిడ్డలను పడేయకుండా ఊయలలో వేస్తే ప్రభుత్వమే వారిని బాధ్యతగా పెంచుతుందని పిల్లలను నేరుగా నిర్వాహకులకు అప్పగించాలనుకునే వారు 94908 81098 నంబర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య , ఆర్ ఎం ఓ డాక్టర్ సుధాకర్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐ సి డి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకువాలి

**జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి**



కరీంనగర్, జనతా న్యూస్: లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు అర్హులైన వారు ఈ నెల 17 వతేది లోగా దరఖాస్తు చేసుకువాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి రాష్ట్ర వ్యాప్తంగా 5000 మంది లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మే 26 నుండి జులై 26 వతేది వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి ) కనీసం 60% మార్కులతో లేదా ఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్) లేదా డిప్లొమా (సివిల్) లేదా బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత ఉన్నవారు ప్రాస్పెక్టస్ ను మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100/- చెల్లించి దరఖాస్తులను పొంది ఈ నెల 17 వ తేదీ లోగా

OC అభ్యర్థులు రూ.10,000/- BC అభ్యర్థులు రూ.5,000/-

SC/ ST అభ్యర్థులు రూ.2,500/- రూపాయలు చెల్లించి మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని, భూభారతి చట్టం అమలులో లైసెన్స్ కలిగిన సర్వేయర్లకు మంచి అవకాశం ఉంటుంది కాబట్టి అర్హత కలిగినటువంటి అభ్యర్థులు ఈ సద్వినియోగ పరుచుకోవాలని అట్టి ప్రకటనలో జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 9849081489, 7032634404, 9441947339 నెంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.

# సి.బి.యస్.ఈ ఫలితాల్లో అల్ఫోర్స్ ప్రభంజనం




కరీంనగర్, జనతా న్యూస్: సంచలన ఫలితాలకు నిర్వచనం అల్ఫోర్స్ విద్యా సంస్థలని మరియు చక్కటి ప్రణాళికలతో అత్యుత్తమ ఫలితాలను సాధించడం అల్ఫోర్స్కే సాధ్యమవుతుందని సాధ్యమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత అధినేత డా|| వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్ (సి.బి.యస్.ఇ)కి చెందినటువంటి విద్యార్థులు నేడు ప్రకటించిన సి.బి.యస్.ఇ. 10వ తరగతి మరియు 12వ తరగతి ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులను సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడారు. ఆరంభం నాటి నుండి ఘన విజయాల పరంపరను కొనసాగిస్తు తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి అల్ఫోర్స్ దిక్సూచిగా నిలుస్తున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం మరింత ఉత్సాహాన్ని పెంపొందించుకొని ఆదర్శనీయంగా కొనసాగుతామని వారు తెలిపారు.

**10వ తరగతి ఫలితాలు: 500 మార్కులకు**

మమోహ్మద్ షాజ్నెన్ తబాసుమ్ జాతీయ స్థాయిలో 99.4% తో 497 మార్కులు సాధిండమే కాకుండా జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిల్వడం చాలా చారిత్రాత్మకమని తెలిపారు. ఎం.సుచీత్ రెడ్డి 98.6% తో 493 మార్కులు, జె.సుప్రభ 98.4% తో 492 మార్కులు, ఆర్.వేదిక, టి.హార్షిని, 98.2% తో 491 మార్కులు, డి.హార్షిత్, 489 మార్కులు, బి.ఆక్రుతి, సిహెచ్ అనీష్ కుమార్, రయానుద్దీన్, 488 మార్కులు, ఎ.నక్షత్ర, పి.శ్రీవర్షిత, కె.నక్షత్ర రెడ్డి 486 మార్కులు, ఎస్. శాలిని, అబ్దుల్ రఫే 484 మార్కులు, డి.వివే డి.వివేక్ 483 మార్కులు, వై. సంవేద్యా ,టి. హార్షవర్ధన్, ఇ.ప్రనీత్ రెడ్డి 482 మార్కులు, ఆర్య, కె. విస్వజ , రెడ్డి 481 మార్కులు, రమేసా ఫాతీమా, టి.అభిరామ్ రెడ్డి 480 మార్కులు సాధించి ముందంజలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకొని ధీటుగా సమాదానాన్ని ఇవ్వడం చాలా స్ఫూర్తి దాయకమని తెలిపారు.

**12వ తరగతి ఫలితాలు: 500 మార్కులకు**

వి.సంజీత రెడ్డి 96.4% తో 482 మార్కులు, ఎన్. అనిరుద్ సాయి 96.4% తో 482 మార్కులు, వి.శశాంక్ రెడ్డి 95.6% తో 478 మార్కులు, జె.వమీకా 94.6% తో 473 మార్కులు, జె.వమీకా 94.6% తో 473 మార్కులు, వి.శశాంక్ రెడ్డి 95.6% తో 478 మార్కులు, ఇ.మృనాలిని 94.6% తో 473 మార్కులు, అబ్దుల్ హాక్ 92.2% తో 461 మార్కులు, టి.సాయి విఘ్నేశ్ 92.2% తో 461 మార్కులు, డి.శ్రీహాన్ కౌశిక్, 92% తో 460 మార్కులు, ఎన్. మైత్రేయి 91.2% తో 456 మార్కులుసాదించి అత్యుత్తమ స్థానంలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకొని ధీటుగా నిలిచారని తెలిపారు. స్ఫూర్తిదాయకంగా విద్యార్థులు 10వ తరగతిలో అత్యధిక సంఖ్యలో 90% మార్కులు సాధించారని మరియు 12వ తరగతి ఫలితాల్లో 13 మంది విద్యార్థులు 90% మార్కులు సాధించడం చాలా చారిత్రాత్మ విజయమని కొనియాడారు. ఆరంభం నాటి నుండి ఘన విజయాల పరంపర కొనసాగింపుకు అహర్నిషలు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి, సహాకారం అదిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.













# హుజురాబాద్‌లో గంజాయిపై ఉక్కుపాదం

**గంజాయికి బానిసలైన యువకులకు ఏసీపీ శ్రీనివాస్ కౌన్సిలింగ్**

హుజురాబాద్, మే 13 జనతా న్యూస్: హుజురాబాద్ పోలీసు సబ్ డివిజన్ పరిధిలో గంజాయి పై ఉక్కుపాతం మొక్కుతామని ఏసీపీ శ్రీనివాస్ స్పష్టం చేశారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చుట్టుపక్కల గ్రామాలలో కొంతమంది యువకులు గత కొన్ని రోజులుగా గంజాయి అమ్ముతున్నట్లు, సేవిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని మంగళవారం ఏసీపీ శ్రీనివాస్ జి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గొడిశాల సురేష్ భద్రాచలం ఏరియా నుండి గంజాయిని కొనుగోలు చేసి గోపగాని నితిన్ (తుమ్మనపల్లి), మద్రిపల్లి అనిల్ (బోర్నపల్లి), లంక దాసరి రాజకుమార్ (అమ్మనగుర్తి), ఎలకపల్లి రాకేష్ (సింగాపురం)అనే యువకులకు విక్రయిస్తున్నారని తెలిపారు. వీరంతా దిగువ మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారిని, వీరిలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించామని వివరించారు. గంజాయి , ఇతర మత్తు పదార్థాలు సేవించకూడదని, అమ్మకూడదని, సేవించిన, విక్రయించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఏసిపి హెచ్చరించారు. ఎవరైనా గంజాయి సేవించే, విక్రయించే వారిపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం సెక్షన్లు 8 (సి) 20(బి) (%ఙఅ%) (బి), 29 ఎన్ డి పి ఎస్ చట్టం-1985 ప్రకారం 100 గ్రాముల కంటే తక్కువ ఉంటే ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ. 10 వేల జరిమానా విధిస్తారని, 100 గ్రాముల కంటే ఎక్కువ, ఒక కిలో కంటే తక్కువ దొరికితే 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష రూ. 1 లక్ష జరిమానా విధిస్తారని, 1 కిలో - 20 కిలోలు దొరికితే పది నుండి ఇరవై సంవత్సరాల వరకు జైలు శిక్ష రూ. 1-2 లక్షల వరకు జరిమానా విధిస్తారని, 20 కిలోలు పైగా ఉంటే 10 - 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 1-2 లక్షల జరిమానా విధిస్తారని వివరించారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయికి అలవాటు పడినా, అమ్ముతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు డయల్ 100 ద్వారా తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. గంజాయి సేవించిన వ్యక్తి యూరిన్ పరీక్ష చేస్తే వాటి నమూనాలు బయటపడతాయని, గంజాయి పీల్చేవారికి పరీక్షలను నిర్వహిస్తే ఎబాన్ డ్రగ్ యూరిన్ టెస్టింగ్ కిట్ ద్వారా 12 రకాల మత్తు పదార్థాలను గుర్తించవచ్చని తెలిపారు. వ్యక్తి శరీర దృఢత్వాన్ని బట్టి నెల నుంచి 6 నెలల లోపు గంజాయి తీసుకుంటే ఈ కిట్ పరీక్షల్లో బయటపడుతుందని తెలిపారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న ప్రాంతాలను గుర్తించామని, ఇకపై ఈ ప్రాంతాలపై నిరంతర నిఘా ఉంటుందని వివరించారు. డివిజన్ పరిధిలో దాదాపు 75 యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేశామని, కమిటీ సభ్యులు మత్తు పదార్థాలు నిషేధం లో భాగంగా కృషి చేస్తున్నారని తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న వారిని పట్టుకునేందుకు కృషి చేసిన హుజురాబాద్ సీఐ కరుణాకర్, హుజురాబాద్ ఎస్ఐ జి. నరేందర్ రెడ్డి లను ఏసీపీ శ్రీనివాస్ జి ప్రత్యేకంగా అభినందించారు.



# భూ సేకరణ సమస్యలు త్వరితగతన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. భారత జాతీయ రహదారి సంస్థ ప్రాజెక్ట్ సంచాలకులు దుర్గాప్రసాద్, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ తో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం భూసేకరణ సమస్యలపై సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గురించి చర్చించారు. ఇదివరకే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సేకరణ విషయంలో అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి సేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూమిని భారత జాతీయ రహదారి సంస్థకు స్వాధీనం చేయాలని సూచించారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

# 5వేల మంది లబ్ధిదారులకు దళిత బంధు రెండవ విడత నిధులు విడుదల చేయండి

**కరీంనగర్ కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

హుజురాబాద్, మే 13 జనతా న్యూస్: హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు పథకం కింద సుమారు 5వేల మంది లబ్ధిదారులకు తక్షణమే రెండవ విడత నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన కరీంనగర్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి దళిత బంధుపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా దళిత బంధు పథకాన్ని అప్పటి సీఎం కేసీఆర్ ప్రారంభించారని గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 18,000 లబ్ధిదారులకు రూ.10 లక్షల చొప్పున నిధులు దళిత బంధు కింద మంజూరయ్యాయని వివరించారు. ఇప్పటివరకు 13 వేల మందికి నిధులు విడుదలై, వారు తమ యూనిట్లను విజయవంతంగా అమలు చేసుకున్నారని, కానీ సుమారు 5 వేల మంది లబ్ధిదారులకు ఇంకా దళిత బంధు పథకం రెండో విడత నిధులు అందాల్సి ఉందని తెలిపారు. వారి ఖాతాల్లో నగదు జమ అయినప్పటికీ, వాటిని ఫ్రీజ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిధుల విడుదలకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసినా ఇప్పటికీ ఒక్క లబ్ధిదారుడికీ నిధులు విడుదల కాలేదన్నారు. ఈ నిధుల విడుదల ద్వారా ప్రభుత్వంపై ఎలాంటి అదనపు భారం పడే అవకాశం లేదని, ఇప్పటికే జమ అయిన ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని, దళిత లబ్ధిదారులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఇల్లందకుంట మాజీ ఎంపీపీ పావని వెంకటేశ్, మొలుగు దిలీప్, నాగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

### దుద్దెనపల్లి, బొమ్మకల్ లో భూభారతి రెవెన్యూ సదస్సుల పరిశీలన



కరీంనగర్, జనతా న్యూస్: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ మండలం సైదాపూర్ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామపంచాయతీ భవనంలో, బొమ్మకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు. రైతులు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సైదాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు భూ సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చుని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైదాపూర్ లోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20 వ తేదీ వరకు సదస్సులు పూర్తయ్యాక, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని వేరుగా నమోదు చేసి రెవెన్యూ సదస్సులో ముగిసేలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మీ సేవా, ఆన్లైన్లో నమోదు చేయాల్సిన అవసరం ఉంటే రైతులకు సహకరించి నమోదు అయ్యేట్టుగా చూడాలని తెలిపారు. సదస్సులో హుజూరాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, తహసిల్దార్లు కనకయ్య, శ్రీనివాస్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సజావుగా జరుగుతున్న ధాన్యం కొనుగోలు : కలెక్టర్ సత్య ప్రసాద్

**నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు**

**కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి**

**ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే ధాన్యం తరలింపు**



జగిత్యాల మే – 13: జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం రోజున మెట్పల్లి మండలం ఆర పేట గ్రామం. ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామం. మల్లాపూర్ మండల్ సాతారం గ్రామం. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అందుబాటులో తార్పలిన్ కవర్లు, ఉండాలని అన్నారు . కొనుగోలుహొచేసిన ధాన్యం ను వెంటనే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు . ఈ సందర్భంగా లి జిల్లా కలెక్టర్హొజగిత్యాల జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతిరోజు మిల్లులకు పంపాలి, రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసిహొ కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు.హొధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హమా లీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంటహొమెట్పల్లిరెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ డీ ఎస్ ఓ .డి ఎం మరియు మండలాల తహసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్రంలో చురుకుగా

# ధాన్యం కొనుగోళ్లు

**ఇప్పటి వరకు 61.45 శాతం యాసంగి ధాన్యం సేకరణ**

**హైదరాబాద్, మే 13 :** తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల పక్రియ వేగంగా కొనసాగుతోందని ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 61.45 శాతం యాసంగి వడ్ల కొనుగోళ్లు పూర్తి అయినట్లు– పేర్కొనింది. మే 12వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది అన్నారు. ఇక, 2023– 24 సంవత్సరం ఇదే సమయానికి 29.88 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి.. 2022–23లో 19.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేపట్టినట్లు– చెప్పుకొచ్చారు. అయితే, గత ఏడాదితో పోలిస్తే యాసంగి సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు– చేసిందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. 2023–24లో 7,178 కేంద్రాలు ఏర్పాటు– చేయగా.. ఈసారి 8,245 కేంద్రాలు నెలకొల్పింది. ఈ ఏడాది యాసంగిలో రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 60.14 లక్షల ఎకరాల్లో వరి సాగైంది.. మొత్తం 1.29 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మొత్తం 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేసింది.

# పౌర రక్షణ వాలంటీర్లుగా నమోదు చేసుకోండి

## యువతకు మై భారత్ పిలుపు




సిద్ధిపేట, జనతా న్యూస్: భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, దేశవ్యాప్తంగా య–ువతను మై భారత్ పౌర రక్షణ వాలంటీర్లుగా నమోదుకమ్మని పిలుపును ఇస్తోంది. నమోదు కాబడిన యువత జాతీయ ప్రయోజనాలలో ముఖ్యంగా అత్యవసర పరిస్థితులు, సంక్షోభ సమయాల్లో కీలక పాత్రలు పోషించడానికి సాధికారతను కల్పించడం జరుగుతుందని నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి మెదక్ జిల్లా యువజన ఆదికారి ఎమ్.రంజిత్ రెడ్డి తెలిపారు. ఈ సమిష్టి ప్రయత్నంలో భాగంగా ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, ఇతరత్రా ఊహించని పరిస్థితులలో పౌర పరిపాలన పట్ల పూర్తి అవగాహనను కల్పించే శిక్షణను పొంది, తదనుగుణంగా ప్రతిస్పందించే స్థితిస్థాపక స్వచ్ఛంద దళాన్ని నిర్మించడం ఈ చొరవ లక్ష్యమని ఎన్వైకే అధికారి రంజిత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉద్భవిస్తున్న భద్రతా సమస్యల దృష్ట్యా, బలమైన, కమ్యూనిటీ ఆధారిత ప్రతిస్పందన కోసం యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం పెరుగుతున్నదని. విస్తృత శ్రేణి సేవల ద్వారా స్థానిక అధికారులకు మద్దతు ఇవ్వడం, పౌర రక్షణ వాలంటీర్లు ఈ విషయంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. వీరికి రెస్క్యూ ఆపరేషన్, తరలింపు కార్యకలాపాలు, ప్రథమ చికిత్స, అత్యవసర సంరక్షణ, ట్రాఫిక్ కంట్రోల్ మేనేజ్మెంట్, జన సమూహ నియంత్రణ, ప్రజా భద్రత, విపత్తు ప్రతిస్పందన, పునరావాస ప్రయత్నాలలో సహాయం చేయడం ఉన్నాయని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఉమ్మడి మెదక్ జిల్లా యువజన ఆదికారి ఎమ్.రంజిత్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రకటనను విడుదల చేసినట్లు తెలిపారు. సన్నద్ధమైన, శిక్షణ పొందిన పౌర దళం యొక్క ప్రాముఖ్యత గతంలో కంటే ఇప్పుడు ఎక్కువగా ఉందని, ఈ జాతీయ మిషన్కు తోడ్పడటానికి మై భారత్ కట్టుబడి ఉందని ఈ నమోదు ప్రక్రియలో 18 సంవత్సరాల నుండీ 30 సంవత్సరాల లోపు వారైన యువత భాగస్వామ్యం కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సిద్దిపేట కొటిలింగెశ్వర ఆలయం పక్కన ఉన్న ఎన్వైకే కార్యాలయానికి వచ్చి పొందొచ్చునని ఆయన సూచించారు. మై భారత్, దాని యువ స్వచ్ఛంద సేవకుల యొక్క డైనమిక్ నెట్వర్కున్ను, ఇతర ఉత్సాహభరితమైన యువ పౌరులను–మై భారత్ సివిల్ డిఫెన్స్ వాలంటీర్లుగా నమోదు చేసుకోవడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నదని రంజిత్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ఉన్న మై భారత్ వాలంటీర్లు, ఈ హెరీదాలో దేశానికి సేవ చేయాలనుకునే కొత్త వ్యక్తులు ఇద్దరూ చేర వచ్చునని తెలిపారు. ఈ చొరవ యువతలో పౌర బాధ్యతను, క్రమశిక్షణ యొక్క బలమైన భావాన్ని పెంపొందించడమే కాకుండా, క్లిష్టమైన పరిస్థితుల్లో వేగంగా పనిచేయడానికి ఆచరణాత్మక ప్రాణాలను రక్షించే నైపుణ్యాలు, శిక్షణతో వారిని సన్నద్ధం చేస్తుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళమైనదని, అధికారిక మై భారత్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉంటుందని అన్నారు. సైట్ https://mybharat.gov.inలో యువత ముందుకు వచ్చి ఈ జాతీయ లక్ష్యం కోసం ఆసక్తిగల యువత/ప్రజలందరినీ సమీకరించాలని ఇది స్పష్టమైన పిలుపును కేంద్ర ప్రభుత్వం ఇస్తోందని, మరింత సమచరనికై,

సంబంధిత దిగువ ఫోన్ నెం: 9650889829 లో కూడా సంప్రదించి పొందవచ్చునని నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి మెదక్ జిల్లా యువజన ఆదికారి ఎమ్.రంజిత్ రెడ్డి తెలిపారు తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

## బిజెపి ఎంపీ ఈటల దిష్టిబొమ్మ దహనం

**సీఎం రేవంత్ రెడ్డి పై ఈటెల వ్యాఖ్యలను ఖండించిన యూత్ కాంగ్రెస్**

హుజురాబాద్ మే 13 జనతా న్యూస్: హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద మంగళవారం బిజెపి నేత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను యూత్ కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఈటల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ మాట్లాడుతూ.. ఈటల అధికారంలో ఉన్నప్పుడు ఆలయ భూములు ఆక్రమించారని, భూములను కాపాడుకునేందుకు బీజేపీ లో చేరారని ఎద్దేవా చేశారు. ఈటల.. రేవంత్ రెడ్డి పై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం మానుకొని రాష్ట్రానికి కేంద్రం నుండి వచ్చే నిధులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈటల.. సి ఎం, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రోడ్ల మీద తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల ఉపాధ్యక్షులు మేకల రాజ్ కుమార్, చల్లూరి విష్ణు వర్ధన్, సంపంగి అరుణ్, ప్రధాన కార్యదర్శి పంజాల రాజు, గోస్కుల మధుకర్ బన్నీ, సంపత్, ఏనుగుల బన్నీ, కృష్ణంరాజు, సాయి, అజయ్, ప్రదీప్, జాన్సన్, సాయి, హర్ష, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనాడే పివోకెను ఎందుకు స్వాధీనం చేసుకోలే

**మీడయా సమావేశంలో కాంగ్రెస్కు అసోం సిఎం ప్రశ్న**



**గువాహటి, మే 13:** 1971లో పాకిస్థాన్తో జరిగిన యుద్ధంలో ఘన విజయం సాధించినా.. పాక్ ఆక్రమిత కశ్మీర్ పీవోకేను ఎందుకు స్వాధీన పర్చుకోలేఓ కాంగ్రెస్ చెప్పాలని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మఅన్నారు. పాక్తో కాల్పుల విరమణ అంశంపై ప్రధాని మోదీని ప్రశ్నించే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని హిమంత బిశ్వ శర్మఅన్నారు. 1971లో పాకిస్థాన్తో జరిగిన యుద్ధంలో ఘన విజయం సాధించినా.. పాక్ ఆక్రమిత కశ్మీర్ పీవోకేను తిరిగి వశపరచుకునేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వెనకాడిందని ప్రశ్నించారు. 'చికెన్ నెక్ ఆఫ్ ఇండియా'గా పిలిచే సిలిగుడి కారిడార్ను కనీసం 100 మైళ్ల మేర అయినా ఎందుకు విస్తరించలేకపోయారని ప్రశ్నించారు. గువాహటిలో నిర్వహించిన మీడియా సమావేశంలో హిమంత బిశ్వ శర్మ మాట్లాడారు. ఒకవేళ ఇందిరాగాంధీ బతికి ఉంటే ఇవే ప్రశ్నలు ఆమెనే అడిగేవాడినని అన్నారు. 1971లో పాకిస్థాన్తో జరిగిన యుద్ధంలో భారత సైన్యం అఖండ విజయం సాధించింది. పీవోకేను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి గానీ, ఈశాన్య రాష్ట్రాలను మిగతా భారతదేశానికి కలిపే 'చికెన్ నెక్'ను విస్తరించేందుకుగానీ, అదే సరైన సమయం. ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ అప్పట్లో ఆ పని ఎందుకు చేయలేదన్నారు. వివిధ దేశాల సరిహద్దులకు దగ్గరగా ఉండే ఈ వ్యూహాత్మక ప్రాంతాలను అప్పుడే భారత్ అధీనంలోకి తీసుకోవాల్సిందని బిశ్వశర్మ అన్నారు. తాజాగా పాకిస్థాన్తో కాల్పుల విరమణపై ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పేందుకు, పాకిస్థాన్లోని ఉగ్రవాద నెట్వర్క్ను పూర్తిగా నాశనం చేసేందుకే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టినట్లు– చెప్పారు. ఆ లక్ష్యం పూర్తయిందని, అందుకే పాక్తో కాల్పుల విరమణకు భారత్ అంగీకరించిందని తెలిపారు. ఉగ్రవాదులకు వత్తాసు పలికిన పాక్ సైన్యానికి కూడా భారత్ ఆర్మీ తగిన రీతిలో బదులిచ్చిందని పేర్కొన్నారు. భారత్ శక్తి ముందు నిలవలేమని భావించిన పాక్ కాళ్ల బేరానికి వచ్చిందని ఎద్దేవా చేశారు. ఇవన్నీ కనిపిస్తున్నా..మోడీని విమర్శించడం తగదన్నారు. వాస్తవాలు గుర్తించి మాట్లాడితే మంచిదన్నారు.

# సెల్ఫోన్ మట్లాడుతూ పట్టాలు దాటే యత్నం

**రైలు ఢీకొనడంతో ఇద్దరు యువకుల దుర్మరణం**

**చెన్నై, మే 13:** సెల్ఫోన్ ,ఏతిలో ఉంటే పరిసరాలను గమనించలేనంతగా మైమరిచిపోతున్నారు. ఈ క్రమంలోనే ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా సెల్ ఫోన్.. ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు తీసింది. ఫోన్ మాట్లాడుతూ పట్టాలు దాటుతున్న ఆ ఇద్దరూ రైలు ఢీకొని మృతి చెందారు. చెన్నైలోని స్థానిక సెయింట్ థామస్ మౌంట్లో ఈ ఘటన జరిగింది. పెరంబలూరుకు చెందిన మహమ్మద్ నఫూల్ (20), సబీర్ అహ్మద్ (20)లు థామస్ మౌంట్ సమీపంలోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతున్నారు. థామస్ మౌంట్ రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం ఇద్దరు సెల్ఫోన్లో మాట్లాడుతూ పట్టాలు దాటు–తున్నారు. అదే సమయంలో ఎగ్మూరు నుంచి తాంబరం వైపు వెళ్తున్న సబర్బన్ రైలు దూసుకొచ్చింది. రైలు డ్రైవర్ ఎన్నిసార్లు హారన్ మోగించినా.. స్దానికులు కేకలు వేస్తున్నా యువకులు పట్టించుకోలేదు. సెల్ఫోన్లో మాట్లాడుతూ పట్టాలపైకి వచ్చేశారు. ఇద్దరినీ రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. యువకుల మృతదేహాలను స్దానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మహమ్మద్ నఫూల్, సబీర్ అహ్మద్ కలిసి ఆడంబాక్కంలోని ఒక హాస్టల్లో ఉన్నారు. ఇద్దరిలో ఒకరు కంప్యూటర్ సైన్స్. మరొకరు ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నారు. ఆదివారం సాయంత్రం వారిద్దరూ సెయింట్ థామస్ మౌంట్ రైల్వే స్టేషన్ సమీపంలోని మైదానంలో క్రికెట్ ఆడటానికి వెళ్లారు. రాత్రి ఇద్దరు హాస్టల్కు తిరిగి రైల్వే ట్రాక్పై నడుచుకుంటూ వెళుతుండగా.. ఈ ఘటన జరిగింది.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ డీఎస్పీ

**సోదాలు చేయగా ఇంట్లో**

**డీఎస్పీ ఇంట్లో వంద బుల్లెట్లు లభ్యం**

**హైదరాబాద్, మే 13 :** ప్రజలకు అండగా ఉంటూ అక్రమాలను అరికట్టాల్సిన పోలీసు అధికారులే అవినీతికి పాల్పడుతున్నారు. లంచాలకు అలవాటు– పడి పేద ప్రజలను వేధిస్తున్నారు కొందరు పోలీసు అధికారులు. తాజాగా ఓ డీఎస్పీ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. సూర్యాపేట డిఎస్పి పార్థసారథి లంచం తీసుకుంటూ ఏసీబీ అ ది, కా ం ు ల క ు దొరికిపోయాడు. దీంతో హయత్ నగర్లోని ఆయన నివాసంతో పాటు– మరికొన్నిచోట్ల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. డీఎస్పీ పార్థసారథి ఇంట్లో అక్రమంగా 100 బుల్లెట్లు– ఉన్నట్లు– గుర్తించారు. అంతేకాకుండా, ఆయన ఇంట్లో భారీగా ఆస్తులకు సంబంధించిన పలు డాక్యుమెంట్లను కూడా గుర్తించారు. ఇల్లీగల్గా బుల్లెట్స్ ఉండడంతో ఏసీబీ అధికారులు హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉ÷ూ పార్థసారధిపై హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విరాట్‌కు దేశం ఘనంగా వీడ్కోలు పలుకుతోంది

**ఆటాడేవాళ్లుంటారు.. వేటాడేవాళ్లుంటారు. ఆటలో వేటాడే యోధులు అరుదుగా ఉంటారు. ఆటను ఆటాడుకున్న అలాంటి వాడొకడున్నాడు.. ఆ ఆట పేరు క్రికెట్ అయితే.. ఆ వేట పేరు విరాట్ కోహ్లీ.. ఇంత బిల్డప్ అవసరమా..? అతను ఆల్‌టైమ్ గ్రేటా అని అడిగేవాళ్లు చాలామంది ఉండొచ్చు. దానిపై చాలా చర్చ జరగొచ్చు. టెస్ట్ క్రికెట్‌కు విరాట్ కోహ్లీ గుడ్‌బై.. మోడ్రన్ టెస్ట్ క్రికెట్‌ను రీ డిఫైన్ చేసిన ప్లేయర్లలో ఒకడైన విరాట్ అలా సింపుల్‌గా సైలెంట్‌గా వెళ్లిపోతాడని ఏ క్రికెట్ అభిమాని కూడా ఊహించలేదు. అచ్చమైన ఆటకు అసలైన ప్లేయర్ వీడ్కోలు చెప్పడం ఎవరికి నచ్చుతుంది? ఓ ఆటగాడు వెళ్లిపోతే ఈ స్థాయిలో పొగడ్తలు అవసరమా.. క్రికెట్‌లో ఇంతకంటే వస్తాదుల్లేరా అని చాలామందికి కంప్లెయింట్ ఉండొచ్చు.**



డాన్ బ్రాడ్‌మన్ కన్నా పెద్దోడా.. గ్యారీ సోబర్స్ కన్నా గొప్పోడా.. బ్రియాన్ లారా కన్నా బ్రిలియంటా.. లేక ప్రపంచ చరిత్రలోనే ఎవరికీ లేని రికార్డును సృష్టించిన క్రికెట్ దేవుడు.. సచిన్ కన్నా గొప్పోడా.. అనొచ్చు. వాళ్లందరితో పోలిక కాదు. ఆ మాటకొస్తే.. కేవలం టెస్ట్ క్రికెట్ మాత్రమే తీసుకుంటే అతనితో సమఉజ్జీలుగా నిలిచే స్మిత్, రూట్ వంటి వాళ్లు కూడా ఉన్నారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న క్రికెట్‌లో వేల మంది అంతర్జాతీయ క్రికెటర్లు వచ్చారు. అందులో గ్రేటెస్ట్‌లు చాలా మందున్నారు. మరెందుకు విరాట్ గురించి అంటే చెప్పుకోవడానికి చాలా ఉంది. ఇండియాలో క్రికెట్ అనేది ఎమోషన్.. కోట్లామందిని కలిపే భావోద్వేగం.. కోట్లమందికి ఆరాధ్యుడైన సచిన్‌లో అలాంటి ఎమోషన్ లేదు. ఇంకా చెప్పాలంటే.. నేటి ఆధునిక భారతీయ క్రికెట్‌కు అతను ముఖచిత్రం. 82 అంతర్జాతీయ సెంచరీలో%శా% 27 వేల పరుగులో.. కాదు విరాట్ అంటే! లేదా ఇప్పుడు టెస్టుల నుంచి రిటైరయ్యాడు కాబట్టి.. 30 సెంచరీలు.. 31 ఆఫ్ సెంటరీలు.. 9230 పరుగులు , ఇండియాలో టాప్ -4 టెస్ట్ టాపర్ ఇలాంటివి కూడా కాదు. విరాట్ అంటే అతని ఆటిట్యూడ్..! అడ్డకొట్టుడు.. దంచికొట్టుళ్లే రివాజైన పొట్టి క్రికెట్ జమానాలో అసలైన క్రికెట్ అంటే ఏంటో చూపించడం మామూలు విషయం కాదు కదా.. తన కళాత్మకమైన ఆటతో టెస్ట్ క్రికెట్‌కు కళ తెచ్చినవాడు. అందరికీ ఉన్నట్లే.. విరాట్‌కు క్రికెట్‌లో ఓ బలహీనత ఉంది. అది మినహా అతను పర్‌ఫెక్ట్ టెక్నిక్ ప్లేయర్. లెజండరీ సునీల్ గవాస్కర్, సచిన్, ద్రవిడ్, లక్ష్మణ్ లాంటి గొప్ప టెస్ట్ ప్లేయర్లతో సమానంగా ఈ నాటి క్రికెటర్లు రాణించాలంటే అది విరాట్ అయితేనే సాధ్యం. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ ది టైమ్ %+.నా.నా.౨% అంటాం. ముఖ్యంగా క్రీడల్లో ఉపయోగించే ఈ మాటను అత్యంత ప్రతిభ చూపిన వాళ్లకే ఉపయోగిస్తాం. ఒక ఆటగాడిగా అతనికున్న రికార్డులే అతనేంటో చెబుతాయి. వర్ధమాన క్రికెట్‌లో దాదాపు అసాధ్యం అనుకునే సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల ఫీట్‌ను బ్రేక్ చేయగలిగినవాడు విరాట్ అని అంతా విశ్వసించారు. ఈవెన్ సచిన్ కూడా అది విరాట్ కు మాత్రమే సాధ్యం అని చెప్పాడు. ఏమైనా విరాట్ నిష్క్రమణతో ఆ రికార్డ్ పదిలంగా ఉండే అవకాశాలున్నాయి. తక్కువ టెస్టులు , వన్డేలు జరుగుతున్న తరుణంలో 82 సెంచరీలు చేయడం అన్నది సామాన్యమైన విషయం కాదు. ఒక్కో ఆటగాడికి ఒక్కో తరహా ఇమేజ్ ఉంటుంది. టెస్ట్, వన్డే ప్లేయర్లు అని... అయితే టెస్టు, వన్డే, టీ-20 , %IPL% ఇలా అన్నింటిలో అంతే ఇంపాక్ట్ ఇచ్చింది వన్ అండ్ ఓన్లీ కోహ్లీ. ఈ మూడు ఫార్మాట్లలో %×జజ చీశీ%.1 గా నిలిచింది %శీఅవ ఖఅఐ నాఙశ్రీఎ% కోహ్లీనే. ఆ తర్వాత ఈ ఫీట్ ఉంది.... మన బౌలర్ బుమ్రాకు.. !ఇండియన్ క్రికెట్ రూపరేఖలను మార్చిన కెప్టెన్‌గా సౌరభ్ గంగూలీని చెబుతారు. దానిని కొనసాగించనవాడు... ధోనీ... ఇక కోహ్లీ అయితే ఆట యాటిట్యూడ్‌నే మార్చేశాడు. అది అనేక సందర్భాల్లో కనిపించింది. అతని రికార్డుల్లో చూపిస్తోంది. 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ.. తాను ఆటగాడిగా ఓడిపోయింది.. 31టెస్టుల్లో మాత్రమే . ఇందులో మిగతా ఆటగాళ్ల పాత్ర ఉన్నా.. ప్రధాన ఆటగాడిగా కోహ్లీ ఎన్నో టెస్టులు గెలిపించాడు. ఇక కెప్టెన్‌గా 68 టెస్టులకు నాయకత్వం వహించిన విరాట్ ఓడిపోయింది 17 టెస్టులు మాత్రమే. ఇది మోస్ట్ సక్సెస్‌ఫుల్ రేట్. 2021 లో ఇంగ్లండ్‌లో అప్పటికే రెండు టెస్టులను కోల్పోయిన భారత్ తిరిగి పుంజుకుని సిరీస్‌ను కూడా కొట్టగలిగిందంటే.. అది కోహ్లీకున్న కసే. విరాట్ అప్పటి టీమ్‌ను ఎలా మోటివేట్ చేశాడో... స్టంప్ మైక్‌లో రికార్డ్ అయిందివిరాట్ అంటేనే ధైర్యం .. అందుకే తన మొదటి టెస్టులోనే అప్పటికే అత్యంత సీనియర్ , ధోనికి క్లోజ్ కూడా అయినటువంటి అశ్విన్‌ను కాదని కరణ్ శర్మను పిక్ చేశాడు. తనను పక్కన పెడుతున్నాడని గ్రహించి బీసీసీఐ ప్రెసిడెంట్‌గా ఉన్న గంగూలీతోనే గొడవకు దిగాడు. అంతెందుకు తనను వన్డే క్రికెట్ కెప్టెన్‌గా తప్పిస్తున్నారని ముందే తెలిసిపోయింది అతనికి.. కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో టెస్ట్ కెప్టెన్సీ కూడా నాకు అక్కర్లేదు పొమ్మన్నాడు. కొంత కాలం కెప్టెన్ గా చేసి ఉంటే.. ఇండియా తరపునే కాదు.. ప్రపంచంలోనే అత్యధిక టెస్ట్ మ్యాచ్‌లు గెలిచిన కెప్టెన్ అయ్యుండే వాడు. 10వేల క్లబ్ అన్నది ఏ ఆటగాడికైనా ఓ డ్రీమ్. దానికి దగ్గరలో ఉండి కూడా టెస్ట్ క్రికెట్‌ను వదిలేశాడు. అంతెందుకు ఇప్పుడు విరాట్ రిటైర్మెంట్‌ను బీసీసీఐ ఒప్పుకోకపోయినా.. అతను మాట వినలేదు. విరాట్ కోరుకుంటే.. టెస్ట్ క్రికెట్‌కు తాను ఇచ్చిన దానికి బీసీసీఐ ఓ ఘనమైన వీడ్కోలు ఇచ్చేది. కానీ తాను మాత్రం సైలెంట్‌గా సైడైపోయాడు..ఏ ఆటగాడిపైనా ఫాల్ అన్నది తప్పదు. విరాట్ దానికి అతీతుడు కాదు.. అన్నీ గొప్పలేనా.. తప్పులు లేవా అంటే ఉన్నాయి. ఇంతటి గ్రేట్ బ్యాట్స్‌మన్ అయినా అవుట్ సైడ్ ఆఫ్ వెళ్లే బాల్‌ను కెలికి అవుటవ్వడం విరాట్ బలహీనత. ఎక్కువ సార్లు కాట్ బిహైండ్, ఫస్ట్ స్లిప్‌లోనే దొరికిపోతాడు. ఆ బలహీనతతో ఓ ఆస్ట్రేలియా సిరిస్, ఇంగ్లండ్ సిరిస్ లో సరిగ్గా ఆడలేకపోయాడు. ఆ బలహీనత నుంచి పట్టుదలతో బయటపడి.. ఆస్ట్రేలియాలోనే సెంచరీలు కొట్టాడు. అయితే 2022 లో కెప్టెన్సీ వదిలేసినప్పటి నుంచి విరాట్ డౌన్ ఫాల్ మొదలైంది. 2014-18 లో కెరీర్ పీక్స్ లో దాదాపు 70 పరుగుల యావరేజ్ ఉన్న అతను లాస్ట్ 3 ఏళ్లలో ముప్పైల్లోకి వచ్చేశాడు. ఇక వదిలేయాలిసిన తరుణం వచ్చిందని అతనికి తెలుసు. వైట్ ఇండియన్ జెర్సీలో... పలుచని దేహంతో బౌండరీలైన్ దాటుతూ లోపలకు వచ్చే ఆ చిరుతను మళ్లీ మనం అలా గ్రౌండ్‌లో చూడలేకపోవచ్చు. అద్భుతమైన విరాట్ ఇన్నింగ్స్‌లు చూసిన అడిలెడ్, ఆంటిగ్వా, నాటింగ్ హామ్, పెర్త్, జోహెన్సస్‌బర్గ్ లు ఇక ఆ ఆటను ఆస్వాదించలేకపోవచ్చు. ధనాధన్ బ్యాటింగ్‌ల కాలంలో ఐదురోజుల క్రికెట్ ను ఇండియాలో ఆకర్షణీయంగా మార్చేసిన వాడు .. టెస్ట్ మ్యాచ్‌లకు కూడా స్టేడియంకు జనాలను ఫుల్ చేసిన వాడు.. అతను. అందుకే గ్రేటర్, గ్రెటెస్ట్‌లు ఎంత మంది ఉన్నా.. విరాట్ విరాటే. ఆట.. మాట.. ఒకే రీతిలో సాగిన వాడు.. అంతటి ప్రైడ్‌కు చాలా మంది ఆటగాళ్లు ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు.

# భయంతో వణికిపోయాం..

### స్టార్క్ సతీమణి అలీస్సా హీలీ

భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ధర్మశాల వేదికగా జరగాల్సిన పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ రద్దయిన విషయం తెలిసిందే. భారత సరిహద్దు నగరాలపై పాకిస్థాన్ మిస్సైల్స్‌తో దాడి చేయడంతో మైదానంలో ఫ్లడ్ లైట్స్ ఆపేసి మ్యాచ్‌ను నిలిపేసారు. ఆటగాళ్లను అక్కడి నుంచి హుటాహుటిన తరలించారు. ధర్మశాల ఎయిర్‌పోర్ట్ మూసి వేయడంతో ప్రత్యేకమైన వందేభారత్ ట్రైన్‌లో ఢిల్లీకి తరలించారు. అయితే ఆ సమయంలో తీవ్ర భయాందోళనకు గురయ్యామని ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్, మిచెల్ స్టార్క్ సతీమణి అలీస్సా హీలీ తెలిపింది. ఆ రోజు తమకు ఎదురైన అనుభవాలను ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పంచుకుంది. ఆ దేవుడి దయ వల్ల అందరం క్షేమంగా బయటపడ్డాం అని చెప్పుకొచ్చాడు.



# డబ్ల్యూటీసీ ఫైనల్‌కు కంగారుల తుది టీమ్



ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షి తో పాటూ, వెస్టిండీస్ పర్యటన కోసం 16 మంది సభ్యులతో కూడిన బలమైన, అనుభవం కలిగిన జట్టును ప్రకటించింది. పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని ఈ జట్టులో అనేక ప్రధాన ఆటగాళ్లతో పాటు కొత్త అవకాశాలు అందుకున్న ఆటగాళ్లకు కూడా చోటు కల్పించారు. ముఖ్యంగా, వెన్ను శస్త్రచికిత్స అనంతరం తిరిగి వచ్చిన ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ పునరాగమనం ఆస్ట్రేలియా జట్టుకు బలాన్ని చేకూర్చింది. అతని తిరిగివచ్చే అంశం టెస్ట్ క్రికెట్లో ఆస్ట్రేలియా ఆల్‌రౌండ్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. అలాగే, దేశీయ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శనలతో ఆకట్టుకున్న బ్యూ వెబ్‌స్టర్‌కు ఎంపిక జరగడం గమనార్హం.బ్యాటింగ్ విభాగంలో, టాప్ ఫామ్‌లో ఉన్న ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్, మార్నస్ లాబుస్చాగ్నే, ఉస్మాన్ ఖవాజా లాంటి అనుభవజ్ఞులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా అలెక్స్ కారీ, జోష్ ఇంగ్లిస్ లు ఎంపికయ్యారు. స్పిన్ విభాగంలో నాథన్ లియాన్, మాథ్యూ కుహ్నెమాన్ కీలక పాత్ర పోషించనున్నారు. ఇక ఫాస్ట్ బౌలింగ్ విభాగాన్ని పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, స్కాట్ బోలాండ్‌ల బృందం నాయకత్వం వహించనుంది. ఇది ప్రత్యర్థి జట్లకు గట్టి పోటీని అందించే బౌలింగ్ దళంగా మారుతుంది.ఒక ఆశ్చర్యకరమైన ఎంపికగా సామ్ కాన్స్టాస్‌ను ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా జట్టులో చేర్చారు. భారత్‌తో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో అతను చూపించిన ప్రతిభ జట్టు సెలెక్షన్‌లో కీలకంగా మారింది. మరోవైపు, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 48 మ్యాచ్‌ల్లో 177 వికెట్లు తీసిన బ్రెండన్ డాగెట్ ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపికయ్యాడు. అతనికి ఇది అంతర్జాతీయ స్థాయిలో మరో అవకాశంగా మారవచ్చు.ఈ జట్టు లార్డ్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగనున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ తుదికి, ఆ తర్వాతి వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌కు మార్పులు లేకుండానే ఎంపిక చేయబడింది. ఈ నిర్ణయం జట్టులో స్థిరత్వాన్ని కల్పించే ప్రయత్నంగా భావించవచ్చు. ఆసక్తికరంగా, జట్టులో అనుభవం, యువ శక్తికి సమతుల్యత ఉండేలా సెలెక్షన్ జరగడం, ఆస్ట్రేలియా క్రికెట్ దృష్టిని భవిష్యత్తుపై సారించడం స్పష్టమవుతోంది. %ఔజ% ఫైనల్‌లో ఈ జట్టు ఎలా రాణిస్తుందో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**ఆస్ట్రేలియా జట్టు :** పాట్ కమ్మిన్స్ (కెప్టెన్), స్కాట్ బోలాండ్, అలెక్స్ కారీ, కామెరాన్ గ్రీన్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్‌స్టాస్, మాట్ కుహ్నెమాన్, మార్నస్ లాబుస్చాగ్నే, నాథన్ లియాన్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్



# క్రికెట్ ఫ్యాన్స్‌కు బీసీసీఐ గుడ్‌న్యూస్

### మే 17న ఐపీఎల్ తిరిగి ప్రారంభం

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ క్రికెట్ ప్రేమికులకు శుభవార్త చెప్పింది. ఐపీఎల్ 2025 పునఃప్రారంభ తేదీని ప్రకటించింది. ఐపీఎల్ 2025 మే 17న తిరిగి ప్రారంభమవుతుంది. ఇటీవల భారత్, పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల కారణంగా బీసీసీఐ ఈ లీగ్‌ను తాత్కాలికంగా వాయిదా వేయడం తెలిసిందే. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ప్రకటన అనంతరం ఉద్రిక్తతలు తగ్గడంతో లీగ్ కంటిన్యూ చేయాలని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. "భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఐపీఎల్ మ్యాచ్‌ల పునఃప్రారంభాన్ని ప్రకటిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం, భద్రతా సంస్థలతో సంప్రదింపుల తరువాత సీజన్ మిగిలిన మ్యాచ్‌లు కొనసాగించాలని నిర్ణయించింది. మే 17వ తేదీన రీస్టార్ట్ కానుండగా, జూన్ 3, 2025 న జరిగే ఫైనల్‌తో ఐపీఎల్ ముగియనుంది.కేవలం 6 వేదికలలో మొత్తం 17 మ్యాచ్‌లు జరుగుతాయి. బీసీసీఐ సవరించిన ఐపీఎల్ షెడ్యూల్‌లో రెండు డబుల్ హెడర్లు ఉన్నాయి, అవి రెండు ఆదివారాల్లో జరుగుతాయి. ప్లేఆఫ్ మ్యాచ్‌లకు సంబంధించిన వేదిక వివరాలను తరువాత ప్రకటిస్తాం" అని అధికారిక ప్రకటనలో పేర్కొంది. భారతదేశ సాయుధ దళాల ధైర్యసాహసాలకు బీసీసీఐ మరోసారి సెల్యూట్ చేసింది. దేశం కోసం వారు చేసే పోరాటం ప్రజలను ప్రశాంతంగా ఉంచుతుంది. దేశంలో అంతా సజావుగా ఉండటానికి వారి కృషి కారణం. భారత బలగాల చర్యలతోనే బీసీసీఐ మిగిలిన ఐపీఎల్ లీగ్ పూర్తి చేయనుంది. జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బోర్డు నడుచుకుంటుందని మరోసారి బోర్డు స్పష్టం చేసింది. ఇప్పటివరకు 2025లో, 3 జట్లు ప్లేఆఫ్ పోటీ రేసు నుంచి నిష్క్రమించాయి. 5 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్ నుంచి తప్పుకున్న మొదటి జట్టుగా మారింది, మాజీ ఛాంపియన్స్ రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు కూడా ప్లే ఆఫ్ రేసు నుంచి తప్పుకున్నాయి. ప్రస్తుత ఛాంపియన్లు కోల్‌కతా నైట్ రైడర్స్ తమ చివరి మ్యాచ్‌లో చెన్నైచేతిలో ఓటమిని చవిచూశారు. దాంతో వారి ప్లే ఆఫ్ అవకాశాలు మరింత క్లిష్టతరం అయ్యాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో టాప్ 3 స్థానాల్లో ఉన్నాయి. వరుస విజయాలు సాధిస్తున్న ముంబై కూడా ప్లే ఆఫ్ రేసులో బెర్త్ కోసం చూస్తోంది.

# రెండు స్టేడియాలకు ఉగ్రవాదుల బెదిరింపులు!



భారత క్రికెట్ ప్రస్తుతం ఒక ఆందోళనకరమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. దేశంలోని వివిధ క్రికెట్ స్టేడియాలకు వం-సగా వస్తున్న బాంబు బెదిరింపులు, అభిమానుల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. మే 12న రాజస్థాన్‌లోని జైపూర్ సవాయి మాన్సింగ్ స్టేడియానికి వచ్చిన బాంబు బెదిరింపు వార్త కలకలం రేపింది. ఈ బెదిరింపు స్పోర్ట్స్ కౌన్సిల్ అధికారిక ఇమెయిల్‌కు పంపబడినట్టు అదనపు ఎస్పీ లలిత్ శర్మ వెల్లడించారు. సమాచారం అందిన వెంటనే అధికారులు అప్రమత్తమై స్టేడియాన్ని ఖాళీ చేయించి, బాంబు డిఫ్యూజర్ దళాన్ని, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపారు. ఈ మేరకు ప్రాథమిక తనిఖీలు జరిగాయి. ఇదే రోజు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ హోల్కర్ స్టేడియానికి కూడా బాంబు బెదిరింపు వచ్చింది. ఇది కేవలం మూడు రోజుల్లో ఆ స్టేడియానికి వచ్చిన రెండవ బెదిరింపుగా నమోదైంది. తుకోగంజ్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ జితేంద్ర సింగ్ యాదవ్ ఈ విషయాన్ని ధృవీకరించారు. అయితే, ఇక్కడ కూడా ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. ఇప్పటికే మే 9న %వీజూశా% కు ఇలాంటి నకిలీ బెదిరింపు ఇమెయిల్ వచ్చిన విషయం తెలిసిందే.ఇలాంటి సంఘటనలు క్రికెట్ స్టేడియాలే కాకుండా, దేశ భద్రతపై కూడా ప్రశ్నలు పెడుతున్నాయి. గత వారం కూడా జైపూర్ స్టేడియానికి ఇమెయిల్ ద్వారానే బాంబు బెదిరింపు వచ్చినప్పుడు, అధికారులు వెంటనే స్పందించి స్టేడియాన్ని ఖాళీ చేయించారు. ఈ విషయాన్ని రాజస్థాన్ స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు నీరజ్, మెంబర్ పవన్ ధృవీకరించారు. ఈ బెదిరింపు అధికారిక స్పోర్ట్స్ కౌన్సిల్ మెయిల్ ఐడీకి పంపబడినదని వారు వెల్లడించారు. ఇంతలో, బాంబు డిఫ్యూజర్ బృందాలు, పరిశీలన దళాలు సుదీర్ఘంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి.ఇది కేవలం రెండు స్టేడియాలకే పరిమితమైలేదు. గత నెలలో ఏప్రిల్ ప్రారంభంలో కోల్‌కతాలోని ప్రసిద్ధ ఈడెన్ గార్డెన్స్ స్టేడియంకు కూడా బాంబు బెదిరింపు వచ్చింది. అప్పట్లో ఐపీఎల్ 2025 లో %ఖఖ= జం జూఖ% మధ్య మ్యాచ్ జరుగుతున్న సందర్భంలో బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌కు తెలియని వ్యక్తి ఒకరు ఈ బెదిరింపు ఇమెయిల్ పంపారు. అయితే ఆ సమయంలో కూడా ఎలాంటి ప్రమాదకరమైన వస్తువులు లభించలేదు.ఈ బెదిరింపుల వెనక కారణాలను విశ్లేషించితే, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఘటన తరువాత భారత్ %-% పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరం కావడం ఒక ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దేశ భద్రతా సంస్థలు, పోలీసులు దీనిపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ, వరుసగా స్టేడియాలను లక్ష్యంగా చేసుకుంటూ వస్తున్న ఈ బెదిరింపులు క్రీడాభిమానులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

## నిర్మాణం పూర్తి చేసుకుంటున్న కూలీ




రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ' . నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, సత్యరాజ్, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. ఈ క్రమంలో దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. రజనీకాంత్‌కు తొలుత వేరే కథ చెప్పానని, అది ఆయనకు నచ్చినా అనుకోని కారణాలతో ఈ కథను పక్కన పెట్టినట్లు తెలిపారు.రజనీకాంత్ సర్‌తో సినిమా చేయాలనుకున్నప్పుడు ఆయన్ను కలిసి ఒక కథ చెప్పాను. అయితే, అది కార్యరూపం దాల్చలేదు. దాదాపు రెండు నెలలకు పైగా ఆ స్క్రిప్ట్‌పై వర్క్ చేశాం. ఆ కథ, దాని నేపథ్యం రజనీ సర్‌కు బాగా నచ్చాయి. రెండు నెలల తర్వాత మళ్లీ ఆయన్ను కలిసినప్పుడు 'ఈ కథ వద్దు. మరొక స్టోరీ చేద్దాం' అని అన్నాను. అదే 'కూలీ'. రజనీ సర్‌కు ఆ స్టోరీ నచ్చినా నేను చేయకపోవడానికి ఒక కారణం ఉంది. నేను అనుకున్న పాయింట్ ఒక చోట పూర్తిగా డౌన్ అయిపోయినట్లు అనిపించింది. దీంతో ఆ ప్రాజెక్ట్‌పై ఆసక్తి సన్నగిల్లిపోయింది. భవిష్యత్‌లో ఎప్పుడైనా కొత్త ఆలోచన వస్తే, ఆ కథను అందుకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్తా. అంతేకానీ, అదే కథను పట్టుకుని రజనీ సర్ విలువైన సమయాన్ని వృథా చేయటం నాకు ఇష్టం లేదని లోకేశ్ కనగరాజ్ చెప్పుకొచ్చారు. ఇక 'కూలీ' విషయానికొస్తే భారీ బడ్జెట్, భారీ తారాగణంతో లోకేశ్ దీన్ని తీర్చిదిద్దారు. ఐటమ్ సాంగ్‌లో పూజా హెగ్డే ఆడి పాడింది. ఆమిర్‌ఖాన్ కూడా అతిథి పాత్రలో తళుక్కున మెరవనున్నారు. ఆగస్టు 14న తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 'కూలీ'ని విడుదల చేయనున్నారు. ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ ఈ మూవీ తీసుకొస్తున్నారు. రజనీకాంత్ ఇందులో కూలీ నెంబర్ 1421గా దేవా పాత్రలో సందడి చేయనున్నారు.

## అమెజాన్ ప్రైమ్‌లోనూ యాడ్స్




ప్రముఖ ఓటిటి స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో యూజర్లకు షాక్ ఇవ్వబోతోంది. ప్రైమ్ వీడియోలో ఇకపై యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. వచ్చే నెల నుంచి సినిమాలు, షోల మధ్యలో ప్రకటనలు కనిపించనున్నాయి. ప్రకటనల్లేని వీడియో స్ట్రీమింగ్ సేవలు పొందాలంటే అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు యూజర్లకు ఇ-మెయిల్స్ పంపిస్తోంది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారికి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ మధ్యలో ప్రస్తుతం ఎలాంటి యాడ్స్ కనిపించడం లేదు. జూన్ 17 నుంచి మాత్రం పరిమితి సంఖ్యలో యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. మెరుగైన కంటెంట్‌ను అందించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- అమెజాన్ యూజర్లకు పంపిన మెయిల్స్‌లో పేర్కొంది. సంప్రదాయ టీవీ ఛానెళ్లు, ఇతర మాధ్యమాల మాదిరిగా కాకుండా 'అర్థవంతమైన' యాడ్స్ మాత్రమే ప్రదర్శిస్తామని తెలిపింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్ షిప్ ధరలో ఎలాంటి మార్పులూ చేయడం లేదని పేర్కొంది. యాడ్ ఫ్రీ ఎక్స్‌పీరియన్స్ కోరుకునే వారి కోసం కొత్తగా రెండు ప్లాన్లను అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్‌షిప్ ఉన్నవారు నెలవారీ రూ.129, ఏడాదికి రూ.699 చొప్పున యాడ్-ఆన్ ప్లాన్స్ తీసుకుంటే ఎలాంటి ప్రకటనలూ కనిపించవని తెలిపింది. జూన్ 17 నుంచి ఈ ప్యాక్స్ అందుబాటులోకి రానున్నాయని పేర్కొంది.

## జయం రవి,కెనిషాల మధ్య పెరిగిన బంధం

### భార్య ఆర్తి కామెంట్స్‌కు కెనీషా ఘాటు జవాబు



హీరో జయం రవి ఇంటి గురించి రోజుకో వార్త వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ముందు నుంచి సింగర్ కెనీషా ఫ్రాన్సిస్ కి జయం రవి కి మధ్య రిలేషన్ ఉన్నట్లు రూమర్స్ నడుస్తున్నాయి. రీసెంట్‌గా ఓ పెళ్లికి వీరిద్దరు జంటగా హాజరవడంతో మరోసారి కోలీవుడ్ లో పుకార్లు మరింత పుంజుకున్నాయి. ఈ ఫోటో క్షణాల్లోనే సోషల్ మీడియా మొత్తం వైరల్ అవ్వడంతో ఇది చూసిన జయం రవి భార్య ఆర్తి సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ చేసింది. 'మాకు చట్టరిత్య ఇంకా విడాకులు అవ్వలేదు, విడాకులు వచ్చేవరకు నేను ఆర్తి రవినే,18 సంవత్సరాలు నాతో కలిసి ఉన్న వ్యక్తి నన్ను ఇంట్లో నుండి గెంటేసి, పిల్లలను కూడా పట్టించుకోకుండా, వారి అవసరాలకు కావలసిన డబ్బు కూడా ఇవ్వడం లేదు' అంటూ షాకింగ్ పోస్ట్ చేసింది. అయితే ఈ మాటలపై తాజాగా సింగర్ కెనీషా రివర్స్ పంచ్ ఇచ్చింది.. ఎవరికీ లొంగని ఒక మగాడు.. ఏ మహిళతో అయితే ఆనందం ఉంటుందో ఆ మహిళ దగ్గరే ఉంటాడు. ఆ మహిళకే మనసు ఇస్తాడు. మౌనంగా ఉంటున్నాను కదా అని నన్ను లైట్ తీసుకోకు.. నా మౌనమే నా బలం' అంటూ ఆర్తికి పరోక్షంగా కొటేషన్‌తో కౌంటర్ ఇచ్చింది. దీంతో సింగర్ కెనీషా పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. అంటే దీని అర్థం ఆర్తి దగ్గర ప్రశాంతత లేకపోవడం వల్లే కెనిషాకి జయం రవి దగ్గరై ఆమెకు మనసిచ్చాడని పూర్తిగా అర్థమవుతుంది అంటూ నెటిజన్ల కామెంట్లు పెడుతున్నారు.



## కాలేజీ డేస్‌లోనే మహేశ్ బాబు తెలుసు

కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుతో త్రిష పరిచయయముందంట. సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రిష జోడీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ జోడికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉం టుంది. వీరిద్దరు అతడు సినిమాలో నటించగా, అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికి కూడా ఈ సినిమా టీవీలో వేస్తే చాలు ఎంతోమంది చూస్తూ ఉంటారు. ఒక రకంగా టీవీలో బ్లాక్ బస్టర్ సినిమా ఏది అంటే అతడు అనే అంటారు అందరూ. మహేష్ బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన ఈ సినిమా థియేటర్స్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన బుల్లి తెరపై మాత్రం మంచి విజయం సాధించింది. ముఖ్యంగా ఈ చిత్రంలో త్రిష, మహేష్ మధ్య సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బావ ప్రేమకోసం ఎదురుచూసే పల్లెటూరి అమ్మాయిగా త్రిష పాత్రలో ఒదిగిపోయింది. ఇక మహేష్ బాబు కూడా కాస్త యాటిట్యూడ్ ప్రదర్శిస్తూ సీరియస్‌గా చాలా అద్భుతంగా నటించారు. వారిద్దరి పాత్రలకి ప్రేక్షకులు ఇట్టే కనెక్ట్ అయ్యారు. అతడు తర్వాత త్రిష మహేష్ బాబు కలిసి సైనికుడు సినిమా చేశారు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ తర్వాత త్రిష, మహేష్ బాబు కలిసి నటించలేదు. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు గురించి త్రిష ఆసక్తికర కామెంట్స్ చేసింది. మహేష్ బాబు తన ఫేవరెట్ హీరోల్లో ఒకరు అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ .. మహేష్ బాబు సెట్ లో చాలా సరదాగా ఉంటాడని, చాలా హార్డ్ వర్క్ చేస్తాడు అని పేర్కొంది.. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా కూడా అందరిని చాలా గౌరవిస్తాడు. అసలు కారవాన్ లోకి కూడా వెళ్లడు. తన షూటింగ్ అయిపోయినా కూడా .. మానిటర్ దగ్గర కూర్చొని ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉంటారు.. చాలా మందికి తెలి యని విషయం ఏంటంటే మహేష్ బాబు నాకు చాలా కాలం నుంచి తెలుసు. మేము ఇద్దరం కాలేజ్ డేస్‌లో చెన్నైలో ఉన్నాము. మా ఇద్దరికి మ్యూచువల్ ఫ్రెండ్స్ ఉండేవారు. వారి వల్ల మహేష్ తో పరిచయం ఏర్పడింది. ఆ టైం లో మేము యాక్టర్స్ అవుతామని ఊహించలేదు. అప్పుడు హాయ్, బాయ్ ఫ్రెండ్షిప్ మాత్రమే ఉండేది అని త్రిష పేర్కొంది. ఇక ఈ అమ్మడు చాలా రోజుల తర్వాత తెలుగులో చిరంజీవితో విశ్వంభర చేస్తుంది.



## చీరకట్టులో కేరళ కుట్టి.. మాళవిక.. కెవ్వు కేక..

సోషల్ మీడియాలో మాళవిక పెట్టిన ఫోటోలకు ప్రస్తుతం కుర్రకారు గుండె వేగంగా కొట్టుకుంటోంది. చీరకట్టులో సింపుల్‌గా కేరళ అందాలతో పాటుగా తన అందాల్ని ప్రదర్శించింది మాళవిక. ప్రస్తుతం ఈమె ఫోటోలు నెట్టింట్లో ట్రెండ్ అవుతున్నాయి. కేరళ కుట్టి మాళవిక మోహనన్ కోలీవుడ్‌లో మంచి సినిమాలు చేస్తూ క్రేజ్ దక్కించుకుంటోంది. డబ్బింగ్ చిత్రాలతోనే మాళవిక తెలుగు ఆడియెన్స్‌ను మెప్పించింది. ఇక త్వరలోనే మాళవిక రాజా సాబ్ చిత్రంతో తెలుగు వారిని నేరుగా పలకరించనుంది. ఈ మూవీ కోసం మాళవిక బాగానే ఎదురుచూస్తోంది. ఇక నెట్టింట్లో ఈ భామ పెట్టే పోజులు, వదిలే ఫోటోలకు కుర్రకారు మతి పోతుంటుంది. తాజాగా చీరకట్టుతో కేరళలో ఇలా చక్కర్లు కొట్టింది



## స్టార్ హీరోయిన్ సినిమాలకు బ్రేక్..!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియరా అద్వాని బిఫోర్ మ్యారేజ్ వరకు సూపర్ ఫాంలో ఉంది. 2023 ఫిబ్రవరిలో సిద్ధార్థ్ తో పెళ్లి తర్వాత కెరీర్ లో దూకుడు తగ్గించింది కియరా. పెళ్లైతే అవకాశాలు తగ్గుతాయి అన్నది ఇదివరకు మాట ఇప్పుడు పెళ్లైనా పిల్లలు ఉన్నా సరే టాలెంట్ కి ఏది అడ్డు రావట్లేదు. ఇప్పటికే బాలీవుడ్ లో చాలామంది హీరోయిన్స్ పెళ్లై పిల్లలు ఉన్నా కూడా సినిమాల్లో రాణిస్తున్నారు. అలియా భట్, దీపిక దీనికి ప్రధాన ఉదాహరణగా చెప్పొచ్చు. ఐతే కియరా జస్ట్ పెళ్లి మాత్రమే చేసుకుంది ఇంకా పిల్లల విషయంలో నిర్ణయాలు తీసుకోలేదని అనుకున్నారు. కానీ ఇప్పుడు అది కూడా అయ్యింది. ప్రస్తుతం కియరా ప్రెగ్నన్సీ గా ఉంది. సో ఈ టైం లో సినిమాలు చేయడం కష్టం. ప్రస్తుతం ఆమె ఎన్ టీ ఆర్, హృతిక్ రోషన్ చేస్తున్న వార్ 2 లో నటిస్తుంది. ఆ సినిమా ఆగష్టు 14న రిలీజ్ అనుకున్నారు. మరి అనుకున్న టైం కు రిలీజ్ అవుతుందా అన్నది చెప్పడం కష్టం. కియరా పోర్షన్ పూర్తై ఉంటే రిలీజ్ చేసే ఛాన్స్ ఉంది కానీ కియరా కి సంబంధించిన సీన్స్ పెండింగ్ ఉంటే మాత్రం సినిమా ఆ టైం కి పూర్తి చేయడం కష్టం. ఈమధ్యనే కియరా ఒక ఈవెంట్ కి బేబీ బంప్ తో వచ్చింది. సో కియరా డెలివరీ అయ్యాక ఎలా లేదన్నా ఒక ఆరు నెలలు రెస్ట్ తీసుకునే ఛాన్స్ ఉంటుంది. ఇంకా టైం కావాలంటే ఒక ఏడాది టైం తీసుకున్నా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. కియరా ఈ ఏడాది పాటు సినిమాలు చేసే ఛాన్స్ లేదు. వార్ 2 తో పాటు అమ్మడు కె.జి.ఎఫ్ టాక్సిక్ లో కూడా నటిస్తుంది. సో కియరా బ్రేక్ తీసుకుంటే కచ్చితంగా ఆ సినిమా మీద ఎఫెక్ట్ పడుతుంది. టాక్సిక్ సినిమాను 2026 సమ్మర్ రిలీజ్ ప్లాన్ చేశారు. మరి కియరా ఈలోగా ఆ షూటింగ్ కి సహకరిస్తుందా లేదా అన్నది చూడాలి. బాలీవుడ్ లో కూడా వార్ 2 తప్ప కియరా వేరే ప్రాజెక్ట్ కి సైన్ చేయలేదు. ఐతే అసలే అవకాశాలు లేని ఈ టైం లో కియరా ఈ బ్రేక్ తీసుకోవడం తప్పనిసరి అయినా ఆమె కెరీర్ మీద కచ్చితంగా ఇంపాక్ట్ పడేలా చేస్తుందని అనిపిస్తుంది. మరి కియరా మళ్లీ బ్రేక్ తర్వాత కంబ్యాక్ ఇస్తుందా లేదా అన్నది చూడాలి.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com